విజయవాడ
సోమవారం,
16 ఫిబ్రవరి 2026
సంపుటి: 22, సంచిక: 47
వెల : 3/- పేజీలు : 12

# నినాదం

నిఖార్సైన జర్నలిజం




Published From Vijayawada, cerculated by Visakhpatnam, Tirupati

## నేడు రాజధానికి
# బిల్‌గేట్స్ బృందం

### సంజీవని, సాగులో సాంకేతికత సహా పలు ప్రాజెక్టుల పరిశీలన

### స్వర్ణాంధ్ర విజన్-2047పై చంద్రబాబు ప్రజంటేషన్

గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ సోమవారం అమరావతిలో పర్యటించను న్నారు. ఆయనతో పాటు ఫౌండేషన్‌కు చెందిన ఆరుగురు ప్రతినిధుల బృందం సచివాలయానికి రానుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లతో వారు సమావేశమవుతారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రాన్ని బిల్‌గేట్స్ సందర్శిస్తారు. ఆర్టీజీఎస్ విధానాలు, సాధిస్తు న్న ఫలితాల్ని గేట్స్‌కు చంద్రబాబు వివరిస్తారు.



**అమరావతి, ఫిబ్రవరి 15**

అనంతరం బిల్‌గేట్స్ బృందంతో సీఎం, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు సమావేశమవుతారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై చర్చిస్తారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇస్తారు. మెడ్‌టెక్, డయాగ్నొస్టిక్స్ సేవలు, సాగులో సాంకేతికత వినియోగం సహా తదితర ప్రాజెక్టుల గురించి వివరిస్తారు. ప్రత్యేకించి గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు గురించి తెలియజేస్తారు. అనంతరం ఉండవల్లిలోని వ్యవసాయ క్షేత్రాన్ని చంద్రబాబుతో కలిసి గేట్స్ బృందం సందర్శించనుంది. డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహకారంతో చేపడుతున్న సాగు విధానాన్ని వీరు పరిశీలిస్తారు. వైద్యారోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్యసేవలు అందిస్తామని ఆ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. "వ్యాధుల్ని ముందుగానే పసిగట్టి వ్యక్తిగతంగా అప్రమత్తం చేయడం, హెల్త్‌కార్డుల రూపకల్పన, డిజిటల్ ఆరోగ్య సేవలు తదితర రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటాం. ప్రస్తుత విధానాల్ని సమీక్షించి.. చేపట్టాల్సిన సంస్కరణలపై ఇప్పటికే 10 మంది అంతర్జాతీయ నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీ వేశాం. ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో డీఎంఐడీసీ సెంటర్ నెలకొల్పుతాం" అని ఓ ప్రకటనలో వివరించారు.




# పాకిస్థాన్ చిత్తు చిత్తు

## సూపర్-8లో టీమ్‌ఇండియా

### చెలరేగిన ఇషాన్.. విజృంభించిన బౌలర్లు

టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా వరుసగా మూడో విజయాన్నందుకుంది. ఆదివారం ఏకపక్షంగా సాగిన గ్రూప్-ఎ పోరులో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (77; 40 బంతుల్లో 10ఐ4, 3ఐ6) ధనాధన్ ఇన్నింగ్స్‌తో భారత్ మొదట 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. సయిమ్ అయూబ్ (3/25), తారిఖ్ (1/24) కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది.



**కొలంబో, ఫిబ్రవరి 15**

బుమ్రా (2/17), హార్దిక్ (2/16), అక్షర్ (2/29), వరుణ్ (2/17) ధాటికి 18 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. ఉస్మాన్ ఖాన్ (44; 34 బంతుల్లో 6ఐ4, 1ఐ6) టాప్ స్కోరర్. చేతులెత్తేసిన పాక్: లక్ష్యం చిన్నదేమీ కాకపోయినా.. అసాధ్యమైంది కూడా కాదు. కానీ పాక్ ఏ దశలోనూ పోటీలో లేదు. ఛేదన మొదలైన పది నిమిషాల్లోనే ఆ జట్టు ఎదురీదాల్సిన పరిస్థితుల్లో నిలిచింది. పాక్ స్పిన్నర్ల హవా సాగిన పిచ్‌పై.. ఆ జట్టు టాప్ ఆర్డర్ వెన్ను విరిచారు భారత పేసర్లు. హార్దిక్ తొలి ఓవర్లోనే ఫర్హాన్‌ను ఔట్ చేస్తే.. బుమ్రా రెండో ఓవర్లో సయిమ్, సల్మాన్ ఆఘాలను వెనక్కి పంపాడు. 13/3తో

- మిగతా 2వ పేజీలో

# ప్రజాకర్షక పథకాలకు తెరదించాం

-2లో

## వ్యవస్థీకృత అంతరాలు సరిచేస్తున్నాం

- తదుపరి ప్రస్థానానికి కేంద్ర బడ్జెట్ ఊతం
- వికసిత భారత్‌కు ఇది పునాది
- వాణిజ్య ఒప్పందాలతో ఎగుమతులకు ఊపు
- తెలుగు రాష్ట్రాలకూ ప్రయోజనం చేకూర్చాం
- నా ఆలోచనలన్నీ దీర్ఘకాలిక దృష్టితోనే..
- 'పీటీఐ' ప్రత్యేక ఇంటర్వ్యూలో మోదీ



ఉత్పాదకతను పెంచేలా ఖర్చులు ఉండాలనేదే తమ సర్కారు నిర్ణయించుకున్న గీటురాయి అని, అందుకే బడ్జెట్లో ప్రజాకర్షక పథకాల జోలికి వెళ్లలేదని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఉద్యోగావకాశాలకు, సుస్థిరాభివృద్ధికి ఊతమిచ్చేలా మౌలిక సదుపాయాలకు రికార్డుస్థాయిలో కేటాయింపులు చేశామని చెప్పారు. ఆదివారం పీటీఐ వార్తాసంస్థకు ఆయన ఈ మేరకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

# పరమేశ్వరుడికి పాగాలంకరణ

## లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

### వైభవంగా బ్రహ్మోత్సవ కల్యాణం.. భక్తజన సంద్రంగా శ్రీశైల క్షేత్రం

ముక్కంటీశుని దర్శనానికి భక్తకోటి కదలిరాగ ఇల కైలాసం శ్రీశైలం పులకించింది. లయకారుడైన పరమశివుడు లింగ రూపంలో ఉద్భవించిన శివరాత్రివేళ శ్రీశైల మహా క్షేత్రం భక్తజనసంద్రమైంది. ఆదివారం మల్లన్న ప్రభోత్సవం, పాగాలంకరణ ఘట్టం, ఆదిదంపతుల బ్రహ్మోత్సవ లీలా కళ్యాణ వేడుకలను చూసి భక్తులు పులకించిపోయారు. రాత్రి నందివాహనంపై భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఆలయోత్సవం నిర్వహించారు.

**శ్రీశైలం, ఫిబ్రవరి 15 )**

నంది వాహనంపై కొలువైన ఆది దంపతులను భక్తులు దర్శించి తరించారు. రాత్రి పది గంటల నుంచి స్వామి వారికి లింగోద్భవకాల మహన్యా సపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను 11 మంది వేదపండితులు నిర్వహిం చారు. అదే సమయంలో ఆలయ ప్రధాన గోపురంపై ఉండే కలశానికి పాగాలంకరణ ప్రారంభిం చారు. ప్రకాశం

- మిగతా 6వ పేజీలో





# కార్యకర్త కష్టాన్ని గుర్తిద్దాం

## పార్టీకి లక్షల మెదళ్లను కదిలించేవాళ్లు కావాలి

- జనసేన పార్టీ భావజాలం చాలా బలమైనది
- అందుకే తమిళనాడు, కర్ణాటక నుంచి ఆహ్వానం
- జనసేన రాష్ట్రానికో, ప్రాంతానికో పరిమితం కాదు
- యువశక్తి అనే ఇంధనం మీదే పార్టీ నడుస్తోంది
- పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం
- రూ.2 కోట్లు విరాళం అందించిన అధినేత పవన్

-2లో

# అమెరికాతో ఒప్పందం మాటున ద్రోహం

## మోదీ సర్కారుపై రాహుల్ ధ్వజం

### ఐదు ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్ నేత



అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేరుతో రైతులకు మోదీ సర్కారు తీవ్ర ద్రోహం తలపెడుతోందని ఆదివారం ఆరోపించారు. ఈ విషయమై ప్రధాని మోదీకి ఆయన పలు ప్రశ్నలు సంధించారు.

-2లో

# ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వే జోన్?

## 3 డివిజన్లకు పరిమితం కానున్న ద.మ.రైల్వే

### విశాఖపట్నం కేంద్రంగా ద.కోస్తా జోన్ కార్యకలాపాలు




-6లో

# పాకిస్థాన్ చిత్తు చిత్తు

(మొదటి పేజీ తరువాయి)




పాక్ కష్టాల్లో కూరుకుపోయింది. ఆ తర్వాత స్పిన్నర్ల మాయ మొదలైంది. అయిదో ఓవర్లో బాబర్ అజామ్ (5)ను అక్షర్ ఔట్ చేయడంతో పాక్ 34/4కు పరిమితమైంది. ఆ దశలో ఉస్మాన్ ఖాన్, షాదాబ్ (14) నిలబడి, పరిస్థితిని కాస్త చక్కదిద్దారు. ఉస్మాన్ ధాటిగా బ్యాటింగ్ చేశాడు. 10 ఓవర్లకు పాక్ స్కోరు 71/4. కానీ అక్షర్ బౌలింగ్‌లో ఉస్మాన్‌ను ఇషాన్ స్టంపౌట్ చేయడంతో పాక్ పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. తర్వాతి ఓవర్లోనే నవాజ్‌ను కుల్‌దీప్, ఆ తర్వాత షాదాబ్‌ను తిలక్ వర్మ ఔట్ చేయడంతో 78/7తో పాక్ ఓటమి ఖాయమైపోయింది. మిగతా ఆట లాంఛనమే. పరీక్షిస్తున్న పరిస్థితుల్లో అంతకుముందు టీమ్‌ఇండియా మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించింది. బంతి బాగా తిరుగుతున్న పిచ్‌పై పాక్ స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. భారత బ్యాటర్లపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. అయినా టీమ్‌ఇండియా అంత స్కోరు చేయడానికి ప్రధాన కారణం ఇషాన్ ఇన్నింగ్స్. స్ట్రోక్‌ప్లేకు కష్టంగా ఉన్న పరిస్థితిల్లోనూ అతడు చెలరేగిపోయాడు. దూకుడు లోపించినప్పటికీ పరిస్థితుల దృష్ట్యా చూస్తే తిలక్ వర్మ (25; 24 బంతుల్లో 2ఐ4, 1ఐ6), కెప్టెన్ సూర్యకుమార్ (32; 29 బంతుల్లో 3ఐ4)ల ఇన్నింగ్స్ కూడా విలువైనవే. ఆఖర్లో దూబె (27; 17 బంతుల్లో 3ఐ4, 1ఐ6) బ్యాట్ ఝుళిపించాడు. మంచి టర్న్ లభిస్తుండడంతో పాక్.. రికార్డు స్థాయిలో ఆరుగురు స్పిన్నర్లను ఉపయోగించింది. టీ20 ప్రపంచకప్‌లో ఇంతకుముందు ఏ జట్టూ ఆరుగురు స్పిన్నర్లతో బౌలింగ్ చేయించలేదు. మందకొడి పిచ్‌పై టీమ్‌ఇండియా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. స్పిన్‌తో బౌలింగ్ దాడిని ఆరంభించిన పాకిస్థాన్ సత్ఫలితాన్ని రాబట్టింది. అస్థిర ప్రదర్శనను కొనసాగిస్తూ.. ఓపెనర్ అభిషేక్ ఖాతా అయినా తెరవకుండానే నిష్క్రమించాడు. సల్మాన్ ఆఘా అతణ్ని ఔట్ చేశాడు. అభిషేక్ స్థానంలో వచ్చిన తిలక్‌ను బ్యాట్ ఝుళిపించకుండా పాక్ బౌలర్లు అడ్డుకోగలిగారు. కానీ సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ ఇషాన్ కిషన్‌ను ఆపలేకపోయారు. పరిస్థితులకు సంబంధం లేకుండా అతడు బ్యాట్ ఝుళిపించాడు. బంతి బాగా టర్నవుతున్నా అతడు తనవైన షాట్లు ఆడడానికి వెనుకాడలేదు. షహీన్ అఫ్రిది బౌలింగ్‌లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. ఆఘా ఓవర్లో ఫోర్, సయిమ్ ఓవర్లో ఫోర్, అబ్రార్ ఓవర్లో 6, 4తో విరుచుకుపడ్డాడు. అబ్రార్ మరో ఓవర్లో వరుసగా రెండు బంతులను బౌండరీ దాటించి అర్ధశతకం (27 బంతుల్లో) పూర్తి చేశాడు ఇషాన్. షాదాబ్‌నూ అతడు వదల్లేదు. అతడి బౌలింగ్‌లో వరుసగా 6, 4 దంచేశాడు. 8.3 ఓవర్లలో 88/2తో భారత్ తిరుగులేని స్థితిలో నిలిచింది. భారీ స్కోరు దిశగా పరుగులుపెట్టింది. కానీ సయిమ్ అయూబ్ బౌలింగ్‌లో ఓ భారీ షాట్ ఆడే ప్రయత్నంలో ఇషాన్ బౌల్డ్ కావడంతో ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. ఆ తర్వాత పరుగులు అంత తేలికగా రాలేదు. పాక్ స్పిన్నర్లు.. బ్యాటర్లకు స్వేచ్ఛనివ్వలేదు. పరిస్థితులను అర్థం చేసుకున్న సూర్యకుమార్, తిలక్ ఎక్కువగా సింగిల్స్‌కే పరిమితమయ్యారు. తిలక్ ఎక్కువగా ఇబ్బందిపడకపోయినా.. సాధికారికంగా కూడా కనపడలేదు. అయినా 14 ఓవర్లలో 125/2తో భారత్ బాగానే కనిపించింది. కానీ జోరందుకోవాల్సిన దశలో ఆ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సయిమ్.. వరుస బంతుల్లో తిలక్, హార్దిక్‌లను ఔట్ చేశాడు. సూర్య, దూబె విపరీతంగా బాదకపోయినా.. అయిదో వికెట్‌కు 33 పరుగులు జోడించడం ద్వారా జట్టు స్కోరు 170 దాటడంతో తమ వంతు పాత్ర పోషించారు. దూబె.. నవాజ్ బౌలింగ్‌లో ఫోర్, అబ్రార్ బౌలింగ్‌లో సిక్స్ బాదేశాడు. మిస్టరీ స్పిన్నర్ తారిఖ్ ఓవర్లోనూ ఓ ఫోర్ కొట్టాడు. అయితే ధాటిగా ఆడే ప్రయత్నంలో తారిఖ్ బౌలింగ్‌లో సూర్య ఔటయ్యాడు. షహీన్ అఫ్రిది వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఫోర్, సిక్స్ బాదడం ద్వారా రింకు (11 నాటౌట్) భారత్‌కు విలువైన పరుగులు అందించాడు.

కొలంబో అంటే స్పిన్నర్లకు ఎంతో అనుకూలించే మైదానం. ఈ ప్రపంచకప్‌లో అక్కడి పిచ్ మరింతగా స్పిన్నర్లకు సహకరిస్తోంది. దీంతో ఆదివారం భారత్, పాకిస్థాన్ జట్లు స్పిన్నర్లకే పెద్ద పీట వేశాయి. ఆటంతా స్పిన్ చుట్టూనే తిరిగింది. ఇప్పటిదాకా టీ20 ప్రపంచకప్‌లో ఏ జట్టూ ఓ ఇన్నింగ్స్‌లో ఆరుగురు స్పిన్నర్లతో బౌలింగ్ చేయించలేదు. పాక్ ఈ రికార్డును ఖాతాలో వేసుకుంది. భారత ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌ను ఆరంభించిందే స్పిన్ ఆల్‌రౌండరైన పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా. అతను కీలకమైన అభిషేక్ వికెట్ తీశాడు. మరో స్పిన్ ఆల్‌రౌండర్ సయిమ్ అయూబ్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి 3 కీలక వికెట్లతో అదరగొట్టాడు. ఫాస్ట్‌బౌలర్ షహీన్ అఫ్రిది 2 ఓవర్లు వేసి 31 పరుగులు సమర్పించుకోగా.. మిగతా ఓవర్లన్నీ స్పిన్నర్లే వేశారు. భారత జట్టు ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లు వరుణ్, కుల్‌దీప్, అక్షర్‌లను తుది జట్టులో ఆడించింది. వీరికి తోడు పార్ట్‌టైమ్ స్పిన్నర్లు తిలక్, రింకు బౌలింగ్ చేశారు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో 31 ఓవర్లు వేసిన స్పిన్నర్లు.. 11 వికెట్లు పడగొట్టారు. పాకిస్థాన్‌తో నో హ్యాండ్‌షేక్ విధానాన్ని భారత్ కొనసాగించింది. టాస్ సందర్భంగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘాతో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కరచాలనం చేయలేదు. మ్యాచ్ ముగిసిన అనంతరం కూడా రెండు జట్ల ఆటగాళ్లు, సహాయ సిబ్బంది హ్యాండ్‌షేక్ చేసుకోలేదు. నిరుడు ఆసియాకప్ నుంచి భారత్–పాక్ క్రికెటర్ల మధ్య కరచాలనం జరగట్లేదు. అభిషేక్ శర్మ.. భారత బ్యాటింగ్ ఆర్డర్లో అత్యంత ముఖ్యమైన బ్యాటర్. నిరుడు ఆసియా కప్ ఫైనల్లో అతణ్ని ఆరంభంలోనే ఔట్ చేయడం ద్వారా భారత్‌ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టింది పాక్. ఇప్పుడు కూడా ఆ జట్టు అతడి కోసం పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుని మ్యాచ్‌లో అడుగు పెట్టింది. తొలి బంతి నుంచి బాదాలని చూసే అతడికి తొలి ఓవర్లో తనే స్వయంగా స్పిన్ పరీక్ష పెట్టాడు సల్మాన్ ఆఘా. వేగం తగ్గించి, వైవిధ్యం జోడించి బంతులు వేసిన అతను.. అభిషేక్‌ను అసహనానికి గురి చేసి వికెట్ పారేసుకునేలా చేశాడు. ఇక్కడి వరకు పాక్ పాచిక బాగానే పారింది కానీ.. ఇషాన్ రూపంలో ముప్పును పాక్ ఊహించలేకపోయింది. అతను ఎడాపెడా షాట్లు ఆడి పాక్ ప్రణాళికలను దెబ్బ కొట్టి మ్యాచ్‌ను భారత్ వైపు లాగేశాడు.




# మాల్దీవుల్లో తేలిన... ఇస్రో రాకెట్ శకలాలు!

## కలకలం రేపుతున్న ఉదంతం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) లోగోతో కూడిన భారీ రాకెట్ శకలం మాల్దీవ్స్ దేశానికి సంబంధించిన దీవిలో కనిపించడం కలకలం సృష్టించింది. సముద్రంలో మరో ఇద్దరితో కలిసి చేపల వేట సాగిస్తున్న ఓ మత్స్యకారుడు దీన్ని తొలుత గుర్తించి ఒడ్డుకు తీసుకొచ్చాడు. అనంతరం అధికారులకు సమాచారం చేరవేశాడు. ఇది తెల్ల రంగులో వంపు తిరిగిన ఆకారంలో కనిపిస్తోంది. రాకెట్‌లో ఇదొక అంతర్భాగమని గుర్తించారు. రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన తర్వాత ఉపగ్రహాలు భద్రంగా విడిపోయేలా ఇది రక్షణ కల్పిస్తుంది. ఈ శకలం ఫోటోలను ఎల్.కునాహందూ దీవిలోని స్థానిక ప్రభుత్వం విడుదల చేసింది. స్థానిక మీడియాలో ఇవి దర్శనమిచ్చాయి. ఇందులో శకలంపై ఇస్రో లోగోతో పాటు భారత అధికారిక చిహ్నం కూడా ఉంది. ఈ రాకెట్‌ను 2025లో తయారు చేసినట్లు కొన్ని అక్షరాలు సైతం ఉన్నాయి. శకలం బరువు తక్కువగానే ఉన్నట్లు గుర్తించారు. శకలంపై కొన్నిచోట్ల పెయింట్ చెదిరిపోయింది. దక్షిణ మాల్దీవ్స్‌లోని ఎల్.కునాహందూ దీవి సాధారణంగా నిర్మానుష్యంగా ఉంటుంది. ఇక్కడ జనావాసాలు లేవు. అయితే, శకలం ఆకాశం నుంచి పడిందా? లేక సముద్రంలో నీటి ప్రవాహానికి కొట్టుకొచ్చిందా? అనే దానిపై చర్చ మొదలైంది. ఇస్రో రాకెట్లను భారత్‌లోని శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తుంటారు. ప్రయోగం పూర్తయ్యాక రాకెట్లు సముద్రంలో కూలిపోతుంటాయి. శకలాలు సైతం సముద్రంలో పడిపోతాయి. మాల్దీవ్స్‌లో కనిపించిన రాకెట్ శకలం శ్రీహరికోట నుంచి ఇక్కడికి వచ్చినట్లు అంచనా వేస్తున్నారు. బలమైన ఈదురు గాలులకు తోడు సముద్ర నీటి ప్రవాహ దిశకు అనుగుణంగా ప్రయాణిస్తూ ఇక్కడిదాకా కొట్టుకొచ్చినట్లు చెబుతున్నారు. మత్స్యకారుడు ఇచ్చిన సమాచారంతోనే ఈ శకలం గురించి తమకు తెలిసిందని కునాహందూ కౌన్సిల్ అధ్యక్షుడు ఇబ్రహీం షకీబ్ చెప్పారు. అందులోని విడిభాగాలు మళ్లీ ఉపయోగపడుతాయన్న ఉద్దేశంతోనే ఒడ్డుకు చేర్చాడని అన్నారు. మొదట దాని గురించి ఏమీ అర్థం కాలేదని చెప్పారు. ఈ నెల 13వ తేదీన పోలీసులు క్షుణ్నంగా పరిశీలించారని, అది భారత్‌కు సంబంధించిన వస్తువుగా నిర్ధారించారని వెల్లడించారు. 2025 డిసెంబర్‌లో శ్రీలంక సముద్ర తీరంలోనూ ఇలాంటి శకలమే కనిపించింది. ఇస్రో సాధారణంగా ఎల్‌వీఎం3, పీఎస్ఎల్‌వీ రాకెట్లను ప్రయోగిస్తుంది. ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టిన తర్వాత సముద్రంలో కూలిపోతాయి. చాలావరకు నీటిలో మునిగిపోతాయి. తేలికైన భాగాలు ముక్కలుగా విడిపోయి నీటిపై తేలుతుంటాయి. నీటిలో ముందుకు కొట్టుకుపోతుంటాయి. తీరానికి చేరుకుంటాయి. అయితే, శ్రీహరికోట నుంచి మాల్దీవ్స్ దాకా సుదీర్ఘదూరం ప్రయాణించడం అరుదైన సంఘటనగా చెప్పుకోవచ్చు.

# అమెరికాతో ఒప్పందం మాటున ద్రోహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15**

“ఇంపోర్ట్ డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్ (డీడీజీ) అంటే ఏమిటి? అమెరికాలో మద్యం తయారీ తర్వాత మిగిలే జన్యుపరివర్తిత (జీఎం) మొక్కజొన్న వ్యర్థాలను మన పశువులకు దాణాగా వేస్తారని దాని అర్థమా? అదే జరిగితే మన పాల ఉత్పత్తులు పూర్తిగా అమెరికా వ్యవసాయ రంగంపై ఆధారపడవా? జీఎం సోయా నూనె దిగుమతులకు అనుమతిస్తే ఆ ప్రభావం మన సోయా రైతులపై పడదా? సోయా ఉత్పత్తుల ధరలు మరింతగా తగ్గితే వారు తట్టుకోగలరా? ఒప్పందంలో అదనపు ఉత్పత్తులనే ప్రస్తావన ఉంది. ముమ్ముందు పప్పు ధాన్యాలు, ఇతర పంటలను కూడా దిగుమతి చేసుకోవాలని అమెరికా మనపై ఒత్తిడి పెంచుతుందని దీనర్థమా? వాణిజ్య అవరోధాలను తొలగించడమంటే ఏమిటి? జీఎం పంటలు, పంటల సేకరణను తగ్గించడం, కనీస మద్దతు ధర, బోనస్‌లు వంటివాటిని తగ్గించడమా? అమెరికా వ్యవసాయోత్పత్తులకు ఒక్కసారిగా తలుపులు తెరిస్తే, ఏటికేడు మరింతగా ఒత్తిడులు పెరుగుతాయి. వాటిని అడ్డుకుంటామా, లేక లొంగిపోతామా? మన సాగు రంగంపై విదేశీ పెత్తనానికి అనుమతిస్తున్నామా?” అని రాహుల్ ప్రశ్నించారు.

# కార్యకర్త కష్టాన్ని గుర్తిద్దాం

**అమరావతి, ఫిబ్రవరి 15**

‘పార్టీలో నాయకుడిగా ఎదగాలనుకొనేవారు క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్త కష్టాన్ని గుర్తించాలి. పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతగా మారి పనిచేయాలి. అప్పుడే వారు సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారు’ అని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం ఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పార్టీ తొలి సభ్యత్వం తీసుకున్న ఆయన కార్యకర్తల బీమా కోసం రూ.2 కోట్ల విరాళం చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి మనోహర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ జనసేన ఐదో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి మొదలవుతుందని, పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం ఒకవారం ముందు నుంచే ప్రారంభమవుతుందని పవన్ తెలిపారు. ‘ఏ వ్యవస్థ అయినా మనుగడ సాధించాలంటే నిబద్ధత, నిజాయతీ కలిగిన నాయకత్వం చాలా అవసరం. జనసేన పార్టీకి వందలు, వేల మంది అవసరం లేదు. లక్షల మెదళ్లను కదిలించే వాళ్లు కావాలి. అలాంటివాళ్లు పదిమంది ఉన్నా ఈ సమాజంలో మార్పు తీసుకురావచ్చు. జనసేన పార్టీ భావజాలం చాలా బలమైనది. 21వ శతాబ్దానికి ఇది రైట్ ఐడియాలజీ. ఈరోజు మనల్ని తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రకు ఆహ్వానించడానికి కారణం మన భావజాలమే. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాపాడేవారికి సముచిత స్థానం కల్పించాలి. ఇందులో కులం, మతం, ప్రాంతాలను పక్కనపెట్టాలి. పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేందుకు ముందుకొచ్చి పార్టీ సభ్యత్వం తీసుకునే వారిని ఉద్యమిగా పిలుస్తాం. జనసైనికుడికి, పార్టీ నాయకులకు మధ్య సమన్వయకర్తగా, పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, కొత్త రక్తాన్ని తీసుకొచ్చి, సభ్యత్వ నమోదు చేయించే వారిని సాధక్‌గా, జనసేన చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధో సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని ప్రదాతగా వ్యవహరిస్తాం’ అని పవన్ పేర్కొన్నారు. ఇకనుంచి పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని ఉద్యమి మెంబర్ షిప్‌గా ప్రకటిస్తున్నామని తెలిపారు. ‘మొన్న జరిగిన తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో నేను వెళ్లి ప్రచారం చేయకపోయినా, ఎన్నికల్లో పార్టీ నిలబడాలి, మన గళం తెలంగాణలో వినిపించాలనే ఆకాంక్షతో పోటీ చేసిన రెండు స్థానాల్లో గెలుపొందారు. అది చిన్న గెలుపే కావచ్చు.. కానీ అది మార్పునకు బలమైన సంకేతం. జనసేన పార్టీ ఒక రాష్ట్రానికో, ఒక ప్రాంతానికో పరిమితం కాదు. పార్టీకి ఆయువు పట్టు యవత. వాళ్ల శక్తి అనే ఇంధనం మీదే పార్టీ నడుస్తోంది. బాధ్యతయుతమైన యువతను నాయకత్వం వైపు తీసుకెళ్లమే లక్ష్యం” అని పవన్ తెలిపారు. ఈ సందర్భంగా గత ఏడాది అత్యధిక సభ్యత్వాలు చేసిన వారి సమక్షంలో ఆదివారం ఉదయం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారితో పవన్ కాసేపు సరదాగా గడిపారు. ఆప్యాయంగా పేరుపేరునా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి స్వయంగా అల్పాహారం వడ్డించారు.

# ప్రజాకర్షక పథకాలకు తెరదించాం

**దిల్లీ, ఫిబ్రవరి 15**

విదేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య, రక్షణ ఒప్పందాలు, సంస్కరణలవల్ల ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు, ప్రపంచవ్యాప్త అస్థిర పరిస్థితుల్లోనూ భారత్ వెలుగుతున్న తీరు.. తదితర అంశాలపై మోదీ సవివరంగా రాతపూర్వక సమాధానాలు ఇచ్చారు. “స్వల్పకాలిక ప్రజాకర్షక పథకాలను మేం ఉద్దేశపూర్వ కంగానే పక్కనపెట్టాం. మునుపటి ప్రభుత్వాల హయాంలో నెలకొన్న వ్యవస్థీకృత అంతరాలను సరిచేయడంపై దృష్టి సారించాం. సాహసోపేత సంస్కరణలు చేపట్టాం. అభివృద్ధి చెందిన భారత్‌కు పునాదులు వేశాం. ఆ ప్రస్థానంలో తదుపరి స్థాయికి చేరేందుకు కొత్త బడ్జెట్ దోహదపడుతుంది. మా ప్రాధాన్యాలు, పాలనకు చక్కని ప్రతిబింబంలా బడ్జెట్ నిలుస్తోంది. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ పయనాన్ని ఇది వేగవంతం చేస్తుంది. మారిపోతున్న ప్రపంచంలో అవకాశాలను మన యువత అందిపుచ్చుకునేలా దీనిని రూపొందించాం. ‘ఇప్పుడు కాకుంటే, ఎప్పుడూ కాదు’ అనే బలవంతపు భావన నుంచి ఈ బడ్జెట్ రాలేదు. వికసిత దేశంగా ఎదగాలనే భారత్ ఆరాటానికి ప్రతీకగా ఇది రూపొందింది. ‘మేం సిద్ధం’ అనే భావన నుంచి ఇది వచ్చింది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా దేశ రక్షణ రంగాన్ని ఆధునికీకరించాల్సి ఉండటంతో దానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాం” అని మోదీ వివరించారు.

### విదేశీ పెట్టుబడిదారుల్లో పెరిగిన విశ్వాసం

“భారత్‌లో ఇప్పుడు రాజకీయ సుస్థిరత ఉంది. అందుకే విదేశీ పెట్టుబడిదారులకు భారత మార్కెట్‌పై విశ్వాసం పెరుగుతోంది. చాలా దేశాలు మనతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారత్‌లో తయారీ రంగం, సేవా రంగం, ఎంఎస్ఎంఈ పరిశ్రమలు బలంగా ఉన్నందువల్లే ఇతర దేశాలతో సాధికారతతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపే స్థాయికి చేరాం. 38 దేశాలతో ఇప్పటికే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం. పెరుగుతున్న పెట్టుబడులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటివాటివల్ల వృద్ధి 7 శాతంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఇలాంటి వ్యయం వల్ల దీర్ఘకాలికంగా ఆర్థిక వృద్ధికి ఎంతో ఊతం లభిస్తుంది. అందుకే ఈసారి వీటికి రూ.12.2 లక్షల కోట్లు కేటాయించాం. రైళ్లు, రహదారులు, విద్యుత్తు వంటి రంగాలపై ఎక్కువ ఖర్చు చేయనున్నాం. తాత్కాలిక ప్రజాకర్షణల ద్వారా కాకుండా ప్రజల జీవన నాణ్యతను పెంచి దేశాభివృద్ధిని వేగవంతం చేయాలనే మా సంకల్పాలను ఇవి చాటుతున్నాయి. భవిష్య తరాలను మదిలో పెట్టుకుని విప్లవాత్మక మార్పుల్ని తీసుకువస్తున్నాం. వేలల్లో విమానాలకు ఆర్డర్లు ఇచ్చాం. విమానాశ్రయాల్ని రెట్టింపు చేశాం. సరకు రవాణా నడవాలు, ఓడరేవులు, తీరప్రాంతాల అనుసంధానానికి పెద్దపీట వేశాం.

### యూపీయే పాలనలో ఆర్థిక అవ్యవస్థ

కేంద్రంలో యూపీయే అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక అవ్యవస్థ కొనసాగింది. అందువల్లనే ఏ చర్చల్లోనూ విశ్వాసంతో ముందడుగు వేయలేకపోయేది. ఏ చర్చలూ కొలిక్కి వచ్చేవి కావు. ఇప్పుడు అనేక దేశాలు, కూటములతో వరస ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. త్వరలోనే మరో మూడు ఖరారు కానున్నాయి. సున్నా టారిఫ్‌తోనే ఎగుమతులు చేయగలుగుతున్నాం. ఇవన్నీ ఈమధ్య కుదిరినవే కావచ్చు. పోటీపడే దేశీయ పరిశ్రమ, విశ్వాసంతో కూడిన అడుగులతో చేస్తున్న ప్రయత్నాలకు తుది ఫలితం ఇవి. ఒక దశాబ్దం క్రితం మనం ఎక్కడున్నామో గుర్తుచేసుకోవాలి.

### రాబోయే దశాబ్దికి మూడు ప్రాధాన్యాలు

సంస్థాగత సంస్కరణల్ని మరింతగా ముందుకు తీసుకువెళ్లడం, నవకల్పనల్ని బలోపేతం చేయడం, సులభతర పాలన.. రాబోయే దశాబ్దానికి ఈ మూడూ నా ప్రాధాన్యాలు. మేం చేపట్టిన సంస్కరణలు సామాన్యులకు ఎంతో లబ్ధి కలిగిస్తున్నాయి. పాలనను సరళతరం చేయడం వల్ల ప్రజలు, వ్యాపారవేత్తలు సునాయాసంగా, విశ్వాసంతో పనులు చేసుకోగలుగుతారు. దళారుల ప్రమేయాన్ని తగ్గించగలిగాం. సంస్కరణలు అనగానే అది ఆర్థిక వ్యవస్థకు, పరిశ్రమలకు సంబంధించినవిగా అనుకుంటారు. సామాజిక రంగంలో సంస్కరణలూ ముఖ్యమే. జీఎస్టీ సంస్కరణలు దీనికి ఉదాహరణ. యూపీఐ చెల్లింపులు మరో మేలైన సంస్కరణ. రక్షణ రంగంలో పదేళ్లలో తెచ్చిన సంస్కరణలు ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో ఫలితాలనిచ్చాయి. కొత్త బడ్జెట్లోనూ రూ.7.85 లక్షల కోట్లను ఈ రంగానికి కేటాయించాలని ప్రతిపాదించాం. మునుపటి కంటే 15% కేటాయింపులు పెంచిన ఏకైక శాఖ ఇదే” అని మోదీ చెప్పారు.

### ఇదో ప్రచార ఎత్తుగడ: కాంగ్రెస్

ప్రధాని ఇంటర్వ్యూను ఓ ప్రచార ఎత్తుగడగా కాంగ్రెస్ కొట్టిపడేసింది. ఎంతో జాగ్రత్తగా సమాధానాలను రూపొందించారని, అమెరికా ముందు మోకరిల్లారనే విమర్శల్ని కప్పిపుచ్చుకునేందుకు తాపత్రయపడ్డారని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు.

### మార్గసూచీ స్పష్టం

ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా కలిపి పాతికేళ్లు అధికారంలో ఉన్నాను. మా పని ముక్కలుముక్కలుగా ఉండదని నా తీరు చాటుతుంది. విస్తృత వ్యూహం, కార్యాచరణ, సమర్థ అమలు, దేశాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచించడం, దీర్ఘకాలిక దృక్పథం, ఒక్కో ఏడాది పురోగమనంలో ప్రస్థానం కొనసాగించడాన్ని నేను ఆచరిస్తాను. ప్రతి బడ్జెట్లోనూ స్పష్టమైన మార్గసూచీ ఉంది. నిర్దేశిత గడువు విధించుకుని చర్యల పరంపరతో తదుపరి బడ్జెట్‌పై తార్కికంగా అడుగులు వేస్తాం.

### దక్షిణాదికి హైస్పీడ్ రైళ్లు, కారిడార్లు

భారతీయ రైల్వేకు రూ.3 లక్షల కోట్లు కేటాయించాం. హైస్పీడ్ రైళ్లతో అనుసంధానతకు, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చాం. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలకు భారీ లబ్ధి కలిగించే ‘దక్షిణ హైస్పీడ్ డైమండ్ కారిడార్’తో సహా ఏడు కొత్త కారిడార్లు నిర్మించేందుకు ప్రాధాన్యం ఇచ్చాం. ప్రయాణికుల రైళ్లు నడిచే మార్గాలపై రద్దీ తగ్గించడానికి సరకు రవాణా కారిడార్లను విస్తరిస్తున్నాం. దశాబ్దం క్రితంతో పోలిస్తే హైవేలకు కేటాయింపులు 500% పెరిగాయి. బయోఫార్మా, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ వంటివాటిలో పెట్టుబడులు పెంచడం ద్వారా ఉద్యోగాల సృష్టికి దోహదపడుతున్నాం.

మేం వచ్చాక నియమాల ఆధారిత వ్యవస్థ తీసుకువచ్చి, విధానాలతో నడిచే పాలన అందించాం. రాజకీయ సుస్థిరత సాధించాం. సంస్కరణలకు పెద్దపీట వేశాం. దాంతో మన దేశంలో పెట్టుబడులకు ప్రపంచ దేశాలు ముందుకు వచ్చాయి. ఈయూతో ఒప్పందం కుదుర్చుకోవాలని మునుపటి ప్రభుత్వాలు ప్రయత్నిస్తే దానిని మేం సాకారం చేశాం. 38 దేశాలతో మనకు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలున్నాయి. ఇదొక మైలురాయి. తయారీదారులకు, సేవారంగానికి ఇవి మహత్తర అవకాశాలు కల్పిస్తున్నాయి. కొత్త మార్కెట్లలోకి మనం ప్రవేశించగలుగుతున్నాం. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ పురోగతితో నేను పూర్తిగా సంతృప్తి చెందడం లేదు. నా స్వభావమే అంత. నిరంతరం ఏదో చేయాలని తపిస్తుంటాను. ప్రజాసేవలో ఇలాంటి శ్రమ తప్పదు. 1920లలో తీసుకున్న నిర్ణయాలు 1947లో స్వాతంత్ర్య సముపార్జనకు పునాది వేశాయి. అలాగే ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు 2047 నాటికి వికసిత భారత్ సాకారమయ్యేందుకు పునాదిలా నిలుస్తాయి. ఇదే తరుణం.. సరైన సమయం’ అనేది ఎర్రకోటపై నుంచి నేను ఇచ్చిన పిలుపు. ఇదిప్పుడు దేశ సంకల్పంగా మారింది. దేశంలో సరికొత్త విశ్వాసం తొణికిసలాడుతోంది.




## స్వర ఝురితో అఖండ నాదార్చన

● సంగీత సేవతో భక్తుల హృదయాలను తాకిన ఆధ్యాత్మిక పరిమళాలు



**విజయవాడ, ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని గవర్నరుపేట శ్రీ సీతారామ చంద్రమూర్తి దేవస్థానంలో స్వర ఝురి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అఖండ నాదార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. సంగీత కళాకారులు సమర్పించిన సంగీత సేవ భక్తుల హృదయాలను ఆధ్యాత్మిక పరిమళాలతో నింపింది. 12 గంటల నిరంతర స్వర ప్రవాహ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన గాయకులు, వాద్యకారులు తమ భక్తి గానాలతో భక్తులను ఆధ్యాత్మిక లోకంలో విహరింపజేశారు. అఖండ నాదార్చనలో భాగంగా చిరంజీవి విష్ణుభట్ల లక్ష్మీ సంహిత ఆలపించిన సాంబశివ, నాద తనుమనిశం శంకరం, ఎందరో మహా నుభావులు, బ్రోచేవారెవరే.. అమూల్య కృతులు ఆలయ ప్రాంగణాన్ని భక్తిరసమయంగా ముంచెత్తాయి. ఆమె స్వరమాధుర్యం, భావప్రకటన, రాగాలాపనలోని నైపుణ్యం భక్తులను ఆధ్యాత్మికానుభూతిలోకి నడిపించాయి. ప్రతి కృతి దైవార్చనగా మారి, అక్కడి వాతావరణాన్ని నాదబ్రహ్మమయంగా తీర్చిదిద్దింది.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, ఫిబ్రవరి 15**

ఫిబ్రవరి 16వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లినిక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## కాపాడేదెవరు??

● వికోటలో భవిష్యత్ తరాల అవసరాల్ని హరిస్తున్న వైనం!!




**వికోట, ఫిబ్రవరి 15**

చిత్తూరు జిల్లా, వికోట మండల కేంద్రమైన వికోటలోని ప్రధానమైన ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల ప్రహరీగోడ కూల్చి వాణిజ్య సముదాయాల్ని నిర్మించాలని ప్రయ త్నిస్తున్న సంగతి విధితమే. భావి తరాల బంగారు భవిష్యత్తుకోసం ముందు చూపుతో ఏర్పాటు చేసిన విశాల ప్రాంగణం తరాల నుంచి అడుగడుగునా ఆక్రమణలకు గురవుతూనే ఉందని స్థానికులు వాపోతున్నారు. రెండు రోజుల క్రితం జిల్లా పరిషత్ వారి ఆదేశాలతో నిర్మాణ పనులు షూరూ అయ్యాయి. సమాచారం అందుకున్న వివిధ సంఘాల నాయకులు, పాఠశాల ఓల్డ్ స్టూడెంట్స్ , స్థానిక ప్రజలు అడ్డుకోగా ప్రస్తుతానికి వాయిదా వేశారు. ఇదిలా ఉండగా కొందరి స్థానిక నేతల సహకారంతో ఇప్పుడున్న ప్రాంగణం రక్షించ బడిందని ,ఎన్నో ఆశలు, ఆశయాలతో ప్రాంత విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. కోట్ల విలువైన స్థలాన్ని కాపాడి భావితరాలకు చేయూతగా నిలవాలని కోరుతున్నారు.

## వికోటలో నేడు పంచాయతీ వనరుల వేలం

**వికోట, ఫిబ్రవరి 15**



చిత్తూరు జిల్లా, వికోట మండల మేజర్ గ్రామపంచాయతీ సంబంధించిన అనేక రకాలైన వార్షిక వనరుల వేలంపాట సోమ వారం ఉదయం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరుగునని పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరేష్ ఓ ప్రకటనలో తెలియజేశారు. డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి, సర్పంచ పి ఎన్ లక్ష్మి సమక్షంలో జరిగే వేలం పాటలో ఆసక్తిగలవారు కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు.

## "వైద్యోనారాయణో హరి"కి నిదర్శనం డాక్టర్ మురుగేష్








● వైద్యుడిగా, లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సేవలకు మురుగేష్ ను వరించిన అమెరికా యూనివర్శిటీ "గౌరవ డాక్టరేట్"

**శాంతీపురం, ఫిబ్రవరి 15**

చిత్తూరు జిల్లా శాంతిపురం వాసుడు , దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యశీ అందిస్తున్న హోమియో వైద్యుడు డా. మురుగేష్ కు ప్రతిష్టాత్మక గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ లభించింది. అమెరికాలోని డాల్వేర్ లో రిజిస్టర్ కాబడి, భారత యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వరిచ్చే గుర్తింపు పొంది వేలాదిమందికి సేవా దృక్పథంతో ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందిస్తున్న గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ సమాజంలో అన్ని రంగాల్లో విశిష్టసేవలు చేస్తున్న వారిని గురించి గౌరవ డాక్టరేట్ తో సత్కరించడం జరుగుతోంది. ఈ క్రమంలో చెన్నై మైలాపూర్లోని భారతీయ విద్యాభవన్ లో ఆదివారం జరిగిన డాక్టరేట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో మురుగేష్ కు సాంప్రదాయం వైద్య విభాగంలో డాక్టరేట్ లభించింది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఫౌండర్ మాన్యుయెల్ , వైస్ ఛాన్సలర్ వెంకటేశన్, ఐఏఎస్ – తమిళనాడు మాజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంపత్ కుమార్ , కడప జిల్లా మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ , మిసెస్ ఇండియా– ఫిట్నెస్ కోచ్ జయమహేష్ , చెన్నై సిటీ పోలీస్ కమీషనర్ రజని, మాయన్నార్ దేశ కౌన్సిల్ సభ్యులు రంగనాథన్, అంతర్జాతీయ న్యాయ నిపుణుడు శ్రీనివాస రావు , చెన్నై క్రైమ్ ఏఎస్పీ తంగరాజన్ , భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ కమిషనర్ సుకుమార్ , కలకత్తా కి చెందిన సుభాష్ సాహా, కర్ణాటకకు చెందిన డా. రామచంద్ర, తెలంగాణకు చెందిన వరుసగా ఆరుసార్లు ఎంఎల్ఏ తదితరులు పాల్గొన్నారు. దేశంలోని అనేక రంగాల్లో సేవలు చేసిన వందలాది మందికి డాక్టరేట్లు ప్రదానం చేసి సేవా యొక్క పరమార్థాన్ని బోధించారు. ఈ సందర్భంగా మురుగేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇకపై అనేక సమాజ సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు.

## జాతీయ నెట్ బాల్ పోటీలలో కృష్ణా యూనివర్సిటీ దూకుడు





**విజయవాడ స్పోర్ట్స్, ఫిబ్రవరి 15**

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల నెట్‌బాల్ టోర్నమెంట్లో రెండవ రోజు కృష్ణా యూనివర్సిటీ దూకుడు కనిపించింది. మారిస్ స్టెల్లా కళాశాలలో కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల నెట్ బాల్ పోటీలు రెండవ రోజు కృష్ణా యూనివర్సిటీ మొదట మాధవ యూనివర్సిటీ, పిండ్వారా (రాజస్థాన్) పై 39–03 తేడాతో ఘన విజయం సాధించింది. ౦ండవ మ్యాచ్ లో జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్‌పై 42–27 తో గెలుపొందింది. తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ, సావిత్రిబాయ్ పూలే యూనివర్సిటీ, ఆర్ టి యుమ్ ఎన్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అఫ్ హర్యానా, హేంచంద్ యాదవ్ యూనివర్సిటీ, ఏ పి జె అబ్దుల్ కలాం టెక్నిలాజికల్ యూనివర్సిటీ, బెంగళూరు యూనివర్సిటీ, అటల్ బిహారి వాజపేయి యూనివర్సిటీ, దావనగిరి యూనివర్సిటీ, సార్వజనిక యూనివర్సిటీ, కవి కులగురు కాళిదాస్ సంస్కృత యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కేరళ, మంగళూరు యూనివర్సిటీ, మహర్షి దయానంద్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ జట్లు గెలిచి లీగ్ బెర్తు రేసులో ముందుకు సాగుతున్నాయి. కొన్ని మ్యాచ్ లకు ముఖ్య అతిధులు గా ఇంచార్జి రెక్టార్ ప్రొఫెసర్ బసవేశ్వరరావు, నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డా. సూర్యనారాయణ, ఎన్ టి ఆర్ హెల్త్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. త్రిమూర్తులు, కృష్ణా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. నవీన లావణ్య లత పాల్గొని క్రీడాకారిణిలను పరిచయం చేసుకొని ప్రోత్సహించారు.



### ఆట కైనా పాట కైనా రెడీ

దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారిణిలకు ఆటవిడుపుగా నిర్వహించిన క్యాంప్ ఫైర్ లో పి. బి. సిధార్ధ విద్యార్థిని విద్యార్థులు చేసిన చేసిన రితమిక్ యోగ, గరగ నృత్యం ఈరోజు ప్రతేక ఆకర్షణగా నిలిచాయి. క్రీడాకారిణిలు కేరింతలతో ప్రాంగణం దద్దరిలింది అనే చెప్పాలి. ఆట కైనా పాట కైనా మేము రెడీ అన్నట్లు వారి ప్రతిభను బయట పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ పాల్గొని సాంస్కృతిక నృత్యాలు చేసిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కె. రాంజీ, ఇంచార్జి రెక్టార్ ప్రొఫెసర్ యమ్. వి. బసవేశ్వరరావు, మారిస్ స్టెల్లా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ ఇన్నాసమ్మ, కృష్ణా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. నవీన లావణ్య లత, అకాడమిక్ ఆఫీసర్ కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ డా. ఎన్. శ్రీనివాస్, కృష్ణా యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్లు, వివిధ యూనివర్సిటీ కోచ్ మేనేజర్లు, మారిస్ స్టెల్లా కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

● వేడుకగా మహా శివరాత్రి

**వికోట, ఫిబ్రవరి 15**

మహా శివరాత్రిని పురస్కరించుకుని అన్ని శైవ క్షేత్రాల్లో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు జరిగాయి. వికోట పక్కనే గల ఆసియా ఖండంలోని ఎత్తైన శివలింగంగల కోటిలింగాల క్షేత్రం వేలాదిమంది భక్తులతో కిటకిటలాడింది. మండల కేంద్రమైన వికోటలో వెలసిన కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలోనూ అర్చకులు ప్రత్యేక అలంకారంతో స్వామి వారిని అలంకరించారు. వేద మంత్రోచ్చారణల నడుమ ఉదయం అభిషేక ప్రియుడైన స్వామివారికి అభిషేకాదులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శివునికి ఇష్టమైన బిల్వపత్రాలతో, పూజా సామగ్రితో వందలాదిగా బారులుతీరిన భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వికోట పురవీధుల్లో రథంపై ఊరేగి భక్తులకు అభయమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజ శర్మ ,భాస్కర శర్మ తదితరుల ఆధ్వర్యంలో పూజలు వేడుకగా జరిగాయి. ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పట్టణంలో కమిటీచే ఏర్పాటుచేయబడిన అర్ధనారీశ్వరుని భారీ కటౌట్లు అందరినీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు సైతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆలూరి సీతారామయ్య , ఈశ్వర్ నగర్ వాసులు, పట్టణ భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దివ్యాంగులకు నూతన పెన్షన్ ఎప్పుడు?

● స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటం

● దివ్యాంగుల హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షులు కిరణ్ రాజ్ బందెల

**విజయవాడ, ఫిబ్రవరి 15** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిసుమారు 20 నెలలు పూర్తయ్యినప్పటికీ ఇప్పటివరకుఒక్క కొత్త దివ్యాంగ పెన్షన్ కూడా మంజూరుచేయకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోందని వైఎస్ఆర్సీపీదివ్యాంగుల విభాగం మాజీ రాష్ట్ర అధ్యక్షులు,దివ్యాంగుల హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షులుకిరణ్ రాజ్ బందెల ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులు, ముఖ్యంగా అర్హులైన వారు, పెన్షన్‌పైనేఆధారపడి జీవిస్తున్నారని ఆయన తెలిపారు. జీవన వ్యయం రోజురోజుకు పెరుగుతున్న ఈ పరిస్థితుల్లోకొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల వారు



తీవ్రమైన ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. "పెన్షన్ అనేది దయాదాక్షిణ్యం కాదు, అర్హులైన పౌరుల హక్కు" అని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముగిసే సమయానికి రాష్ట్రంలో సుమారు 8 లక్షల 25 వేల మంది అర్హులైన దివ్యాంగులకు పెన్షన్ అందించబడిందని, ప్రస్తుతం ఆ సంఖ్య సుమారు 7 లక్షల 70 వేల మందికి మాత్రమే పరిమితమైందని ఆయన పేర్కొన్నారు. అంటే గత రెండు సంవత్సరాల్లో సుమారు 50 వేల పెన్షన్లు తగ్గినట్లుగా కనిపిస్తోందని ఆరోపించారు. కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు పెన్షన్లు పెరగాల్సిందిపోయి తగ్గిపోవడం ప్రజలకు ఆందోళన కలిగిస్తోందని అన్నారు. అర్హులైన వారికి తక్షణమే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, పెన్షన్ కోసం దరఖాస్తు చేసిన ప్రతి అర్హుడికి న్యాయం చేయాలని, పెన్షన్ మంజూరులో జరుగుతున్న ఆలస్యాలకు గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే దివ్యాంగులు, దివ్యాంగ సంఘాలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేపట్టాల్సి వస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కిరణ్ రాజ్ హెచ్చరించారు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

# కోటప్పకొండలో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

- అశేష భక్తజనంతో కిటకిటలాడుతున్న ఆలయం
- ఆనందవల్లి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్
- కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి అనిత, ప్రభుత్వ విప్ జీవీ ఆంజనేయులు
- త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, హైకోర్టు న్యాయమూర్తులు



**విజయవాడ స్పోర్ట్స్, ఫిబ్రవరి 15**

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల నెట్‌బాల్ టోర్నమెంట్లో రెండవ రోజు కృష్ణా యూనివర్సిటీ దూకుడు కనిపించింది. మారిస్ స్టెల్లా కళాశాలలో కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగ ుతున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల నెట్ బాల్ పోటీలు రెండవ రోజు కృష్ణా యూనివర్సిటీ మొదట మాధవ యూనివర్సిటీ, పిం డ్వారా (రాజస్థాన్ ) పై 39--03 తేడాతో ఘనవిజయం సాధించింది. ెండవ మ్యాచ్ లో జవహర్ లాల్ నెహ్రు టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ పై 42-27 తో గెలుపొం దింది. తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ, సావిత్రిబాయ్ పూలే యూనివర్సిటీ, ఆర్ టి యుమ్ ఎన్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అఫ్ హర్యానా, హేంచంద్ యాదవ్ యూనివర్సిటీ, ఏ పి జె అబ్దుల్ కలాం టెక్నిలాజికల్ యూనివర్సిటీ, బెంగళూరు యూనివర్సిటీ, అటల్ బిహారి వాజపేయి యూనివర్సిటీ, దావనగిరి యూనివర్సిటీ, సార్వజనిక యూనివర్సిటీ, కవి కులగురు కాళిదాస్ సంస్కృత యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కేరళ, మంగళూరు యూనివర్సిటీ, మహర్షి దయానంద్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ జట్లు గెలిచి లీగ్ బెర్తు రేసులో ముందుకు సాగుతున్నాయి. కొన్ని మ్యాచ్ లకు ముఖ్య అతిధులు గా ఇంచార్జి రెక్టార్ ప్రొఫెసర్ బసవేశ్వరరావు, నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డా. సూర్యనారాయణ, ఎన్ టి ఆర్ హెల్త్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. త్రిమూర్తులు, కృష్ణా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. నవీన లావణ్య లత పాల్గొని క్రీడాకారిణిలను పరిచయం చేసుకొని ప్రోత్సహించారు.

### ఆట కైనా పాట కైనా రెడీ

దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారిణిలకు ఆటవిడుపుగా నిర్వహించిన క్యాంప్ ఫైర్ లో పి. బి. సిధార్ధ విద్యార్థిని విద్యార్థులు చేసిన చేసిన రితమిక్ యోగ, గరగ నృత్యం ఈరోజు ప్రతేక ఆకర్షణగా నిలిచాయి. క్రీడాకారిణిలు కేరింతలతో ప్రాంగణం దద్దరిలింది అనే చెప్పాలి. ఆట కైనా పాట కైనా మేము రెడీ అన్నట్లు వారి ప్రతిభను బయట పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ పాల్గొని సాంస్కృతిక నృత్యాలు చేసిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కె. రాంజీ, ఇంచార్జి రెక్టార్ ప్రొఫెసర్ యమ్. వి. బసవేశ్వరరావు,

మారిస్ స్టెల్లా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ ఇన్యాసమ్మ, కృష్ణా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా. నవీన లావణ్య లత, అకాడమిక్ ఆఫీసర్ కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ డా. ఎన్. శ్రీనివాస్, కృష్ణా యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్లు, వివిధ యూనివర్సిటీ కోచ్ మేనేజర్లు, మారిస్ స్టెల్లా కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నంది వాహనంపై కైలాసనాథుడు





**తిరుపతి(టిటిడి), ఫిబ్రవరి 15**తిరుపతి శ్రీ క పిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం రోజైన ఆదివారం రాత్రిశ్రీ కామాక్షి సమేత క పిలేశ్వరస్వామి నంది వాహనంపైఅభయ మిచ్చారు.భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో సాయంత్రం 6 గంటల నుండి వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు. మహావిష్ణువుకు గరుడ వాహనం ఎంత ప్రీతికరమైనదో పరమేశ్వరునికి నంది వాహనం అంత విశిష్టమైనది.

### లింగోద్భవకాల అభిషేకం...

ఫిబ్రవరి 16వ తేదీ సోమవారం తెల్లవారుజామున 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 8 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. వాహన సేవలో టీటీడీ సివిఎస్వో కే.వి.మురళికృష్ణ, ఆలయ ప్రత్యేకాధికారి డి.ఫణికుమార్ నాయుడు, సూపరిం టెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు......

# తలకోన ఆలయ ప్రస్థానంలో చిరకాల కీర్తినీయుడు...!

- లోక కళ్యాణం కోసం ఆది దంపతులైన శివపార్వతులకు పట్టు వస్త్రాలను సమర్పించిన పుణ్య దంపతులు ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధారెడ్డి
- శాస్త్రోక్తంగా వేద పండితుల పూజా కార్యక్రమాలు
- శివన్నామ స్మరణలతో మారుమోగిన తలకోన పుణ్యక్షేత్రం

**చిన్నగొట్టిగల్లు, ఫిబ్రవరి 15** (



పుణ్యక్షేత్రాలకు ఖిల్లాగా మారిన ,తిరుపతి జిల్లాలో, ప్రసిద్ధి చెందిన తలకోన ఆలయ చరిత్రను తిరగరాసేలా,ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో పునః నిర్మాణ పనులు చేపట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని తలకోన ఆలయ ప్రస్థానంలో చిరకాల కీర్తినియుడిగా చరిత్రలో నిలిచారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, టి. టి.డి చైర్మన్ బి. ఆర్ నాయుడు లు అందించిన సహకారంతో 20 కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి తలకోన ఆలయ పునర్నిర్మానంతో పాటు కోనేరు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుత ుండడం చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నాని కి మాత్రమే సాధ్యమైంది. రాష్ట్ర నలుదిశలు నుంచి వచ్చే యావన్మంది భక్తాదులను, భక్తి పరవశ్యాన్ని అందించే ధార్మికక్షేత్రంగాను, మరోవైపు పర్యాటకులకు ఆతిథ్యవి ుచ్చే తలకోనను అభివృద్ధి చేసిన ఘనత,ఎమ్మెల్యే పులివర్తి నానికి దక్కడం, ఎన్నో జన్మల పూజ ఫలిత మని ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ , ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజలకు అందిస్తున్న సేవలపై హర్షం వ్యక్తం చేస్తుండడం మహాశివరాత్రి బ్రహ్మోత్ ్సవాలలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.

### లోక కళ్యాణం కోసం దేవాది దేవతలు పరమ శివునికి భార్యను వెతకడం

విశ్వ శ్రేయస్సు కోసం తారకసురుని సంహారించిన శివుడు, పరమ ప్రయోజనాన్ని నెరవేర్చగల కారణజన్ముని సంభవింపచేయడానికే ఆది దంపతులు అయిన శివ పార్వతుల కళ్యాణం ఆవశ్యకం అని,.సతీదేవి వంటి కన్యక కోసం అన్ని లోకాలను గాలించారు దేవాది దేవతలు. హిమవంతుడు మేనకా దేవిల కుమార్తె అయిన పార్వతి దేవిని గుర్తించారు. ఇరుపక్షాల దేవాది దేవతలు రమణి రమణుల నడుమ ఉప్పతిల్లే రాగభరిత రాయబారం, ఎట్టకేలకు ఫలించింది. నిరాడంబరత, సదా వైభవ సద్విరాజిత అపరాజిత, అపరంజి కళా సుందరి, హిమధరాధర సుత సోకులు, మొగ్గ వంటి బుగ్గలపై దిష్టి చుక్కలు జిగేల్ జిగేల్ అనేలా అపర్ణ అందానికి మరింత మెరుగులు దిద్దేలా పార్వతి దేవి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించి సదాశివుని చెంతకు చేరేలా వైదిక మం త్రయుక్తంగా అర్చకులు ఆహ్వానం పలుకుతున్నారు.

### ఆది దంపతుల పరిణయానికి పట్టు వస్త్రాలను సమర్పించిన పుణ్య దంపతులు ఎమ్మెల్యే పులివర్తినాని, సుధారెడ్డిలు

సశైవ సాంప్రదాయ బద్ధ వచనాల కైవారంతో శాస్త్రోక్తంగా జరుగుతున్న వేద పండితులు పూజ కార్యక్రమాలకు పుణ్య దంపతులైన ఎమ్మెల్యే పులివర్తి నాని సతీసమ్మేతంగా సుధారెడ్డి లతో కలిసిశంఖ ద్వానాల శృంగనాద సందోహాలతో, మర్దళ, తద్దిమి, తకిట ధ్వనులు, తప్పెట్ల తాళాల చప్పుళ్ల మధ్య సదా శివుడు సాంబ శివుడుగా మారే మంగళ ముహూర్త వేళ, భక్తగణాలు ముక్త కంఠంతో జయ జయ శంకర పాహిమాం పాహిమాం అంటూ వేడుకుంటున్న శబ్ద ధ్వనుల మధ్య సాంప్రదాయబద్ధంగా ఆది దంపతులైన శివ పార్వతులకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ అపురూప ఘట్టాన్ని తిలకించిన భక్తాదులు శివన్నావ ుస్మరణలతో తలకోన పుణ్యక్షేత్రాన్ని మారుమోగించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని,సుధా రెడ్డిలకు ఆలయ కమిటీ చైర్మన్ సోమనాథ్ రెడ్డి,ఈ ఓ రవీంద్ర రాజు ల ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.


### ఎమ్మెల్యే పులివర్తి నాని,సుద్ధారెడ్డిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు

ఎమ్మెల్యే పులివర్తి నాని సుధా రెడ్డి ల ఆధ్వర్యంలో 5 వేల మందికి పైగా భక్తులుకు మజ్జిగ, వాటర్ బాటిల్స్ లతో రుచికరమైన అన్నదానం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని సేవలు పై ప్రజలు హర్షాతి హర్షాలను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని,సుధారెడ్డి ఆదేశాలుతో సేవలు అందించిన ప్రత్యేక టీమ్, కూటమి శ్రేణులు అందించిన సహకారం ప్రజలను మరింత మంత్రముగ్ధులను చేసింది. ఎమ్మెల్యే కీర్తిని పెంచిన స్పెషల్ టీమ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# గజేంద్ర 'మోక్షం'

'ఎవ్వనిచే జనించు, జగమెవ్వని లోపలనుండు లీనమై' అనే పోతన గారి పద్యం సుప్రసిద్ధం. ఇప్పటి సంగతేమో కానీ, ఇటీవలి వరకూ ఈ పద్యం విననివారు ఉండరు. దాని వెనక కథేమిటంటే, ఓ ఏనుగు మడుగులోకి దిగింది. ఓ మొసలి దాని కాలు పట్టు కుంది. విడిపించుకోడానికి ఏనుగు హోరాహోరీ పోరాడింది. ఆ పోరాటం ఏళ్ళ తరబడి సాగింది. ప్రాణం కడతేరే దశలో ఏనుగు ఈశ్వరునికి మొర పెట్టుకుంది. ఆ క్రమంలో ఏకంగా విశ్వమూలాల్లోకి వెళ్ళిపోయింది; ఈ జగత్తు ఎవరివల్ల పుట్టిందో, ఎవరిలో ఉంటుందో, ఎవరిలో లయమైపోతుందో, పరమేశ్వరుడెవరో, అనాది మధ్య లయుడెవరో, అంతా తనే అయినవాడెవరో– అతని నుంచి పుట్టిన ఈశ్వరుని శరణువేడుకుంటు న్నానంటుంది. అప్పుడు ఈశ్వరుడు వచ్చి మొసలిని చంపి ఏనుగును రక్షిస్తాడు!



ఈ క్షణాన ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఏనుగులు ఇలాగే మొరపెట్టుకుంటున్నాయి; ఈసారి అక్కడి అటవీ గ్రామాల వాళ్ళు కూడా ఆ మొరలో గొంతు కలుపుతున్నారు. మనుషులకీ, ఏనుగులకీ మధ్య అక్కడ పతాక స్థాయిలో జీవన సమరం జరుగుతోంది. ఉభయులనూ రక్షించగల ఈశ్వరుడే కనుచూపు మేరలో కానరావడం లేదు. గత పన్నెండేళ్ళలోనే 68 ఏనుగులతోపాటు, 698 మంది మనుషులు మరణించారు. కొద్దిరోజుల క్రితమే ఓ 70 ఏళ్ళ వృద్ధుని ఏనుగులు తొక్కి చంపేశాయి. భారత వన్యప్రాణి సంస్థవారూ, జంతు సంక్షేమ సంఘం వారూ రంగంలోకి దిగి చేస్తున్న రోదనలు అక్షరాలా అరణ్యరోదనే అయి నట్టు కనిపిస్తున్నాయి. మరీ క్రూర జంతువులను మినహాయిస్తే, ఏనుగులు సహా వన్యప్రాణులతో మనిషి సహజీవనం చేయని దశ చరిత్రలో కనిపించదు. ఇప్పుడు సహజీవనం చేయలేని దశకు చేరుకున్నాడు. అందుకు తనే బాధ్యుడు తప్ప వన్యప్రాణులు కావు. ఈ భూమండలం మీద జీవించే హక్కు అన్ని ప్రాణులకూ ఉన్న సంగతి మరచిపోయి తన సర్వం సహాధిప త్యాన్ని స్థాపించుకోడానికి పూనుకున్నాడు. అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా అడవుల్ని నరికేసి జనావాసాలను సృష్టిస్తున్నాడు, గనులు తవ్వేస్తున్నాడు, అడవుల్లో ఎక్కడబడితే అక్కడ విద్యుత్తంత్రులను వేలాడదీస్తున్నాడు. దాంతో వన్యప్రాణులకు సంచార భూమి కుదించుకుపోయి ఊళ్ళమీద పడుతున్నాయి. ఇటీవలి వరకూ ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఏనుగుల సంఖ్య నామమాత్రం. ఇప్పుడు మూడు వంతుల మేరకు, అంటే దాదాపు 400కు వాటి సంఖ్య పెరిగిపోయింది. అభివృద్ధి పేరిట జరుగుతున్న తవ్వకాల వల్ల అలవాటుపడిన దారులు మరచిపోయి అవి జనావాసాల్లోకి వచ్చిపడుతున్నాయి. 90 శాతం ఏనుగుల మరణానికి విద్యుదాఘాతాలే కారణమంటున్నారు. ఆ పైన గోతులు, బురద నేలలు వాటి ప్రాణాలు హరిస్తున్నాయి. అడవి జంతువులను మచ్చిక చేసుకుని వాడుకోవడంలో ఎంతో తెలివి కనబరచిన మనిషి, చివరికి వాటితోనే పోరాడి ప్రాణాల మీదికి తెచ్చుకునే తెలివి హీనతకు దిగ జారడం ఆశ్చర్యం కలిగిస్తుంది. స్వార్థం వికటించి ప్రకృతి విధించిన అన్ని రకాల హద్దులనూ, సహజీవన ధర్మాన్నీ ఉల్లంఘించడమే అందుకు కారణం. పురాణ, ఇతిహాస కాలంతో మొదలుపెట్టి, చరిత్ర కాలం వరకూ మనిషికీ, ఏనుగుకీ ఉన్న అనుబంధం అనేక రూపాల్లో అక్షరబద్ధమైంది. ఏనుగు ముఖంతో ఉన్న గణపతిని కొలవడం సరేసరి; 'ఏనుగు మీద రాముడు, ఎంతో చక్కని దేవు'డని పిల్లలు పాడుకోవడం మనకు తెలుసు. ధర్మరాజు వాకిట్లో ఏనుగుల నుంచి స్రవించే మదం బురద కట్టగా, కిక్కిరిసిన సామంత రాజులు ధరించిన ఆభరణాల నుంచి జారిన రజం ఆ బురదను కప్పేసిందంటూ ధర్మరాజు గజ సంపదనూ, సామంత రాజుల బలగాన్నీ కూడా -- 'ఎవ్వాని వాకిట నిభమద పంకంబు రాజభూషణ రజోరాజి నడగు' అనే పద్యంలో అద్భుతంగా వర్ణిస్తాడు తిక్కన. యుద్ధంలో ఓడిన తర్వాత, ఏనుగునెక్కి, రెండు వైపులా అనేక ఏనుగులు వెంట రాగా పురవీథుల్లో ఎలా విహరించగలవంటూ, చక్కని మరో తిక్కన పద్యంలో అర్జునుడు దుర్యోధనుని ఆక్షేపిస్తాడు. 'ఏనుగునెక్కినాము ధరణీంద్రులు మొక్కగ నిక్కినాము' అంటూ తిరుపతి వెంకటకవులు సగర్వంగా చెప్పుకుంటారు. ఏనుగునెక్కి యుద్ధాలు చేసిన మనిషి ఏనుగుతో యుద్ధం చేయవలసి రావడమే అతని వివేక భ్రష్టతకు పరాకాష్ఠ. ఛత్తీస్‌గఢ్ అడవులు ఘోషిస్తున్న సత్యం అదే!



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు దుర్గాఘాట్‌లో పుణ్యస్నానం ఆచరించారు. ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చి పవిత్ర కృష్ణా నదిలో స్నానాలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దుర్గా ఘాట్ మరియు సీతానగరం ఘాట్ వద్ద భక్తజనం సందడి నెలకొంది. భద్రతా ఏర్పాట్లు, ప్రత్యేక సదుపాయాలతో అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. పుణ్యస్నానాల కోసం మహిళలు, వృద్ధులు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఘాట్లు భక్తిరసంతో నిండిపోయాయి. మంత్రి కొల్లు రవీంద్ర దుర్గాఘాట్‌లో పుణ్యస్నానం ఆచరించారు.



## మహాశివరాత్రి వేళ

# కృష్ణా తీరం భక్తులతో కళకళలాడింది























# విశాఖ తీరంలో 'ప్రపంచ యుద్ధనౌకల ప్రదర్శన'

- హాజరుకానున్న 70 దేశాల నౌకాదళ బృందాలు
- విశాఖ తీరంలో మరో సంబరం
- ప్రపంచ యుద్ధనౌకల ప్రదర్శనకు రంగం సిద్ధం
- 18న ఫ్లీట్ రివ్యూ, 19న మిలన్, ఇంటర్నేషనల్ సిటీ పరేడ్




విశాఖ సాగర తీరం ప్రపంచ యుద్ధ నౌకాదళ ఉత్సవానికి సిద్ధమైంది. ఇందుకోసం భారత నౌకాదళం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో వివిధ దేశాల నౌకల రాక సైతం మొదలైంది. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, మిలన్ 2026, నేవీ చీఫ్‌ల కాన్ క్లేవ్‌కి విశాఖ నగరం వేదికైన తరుణంలో ఏర్పాట్లపై గత 3 నెలలుగా జిల్లా యంత్రాంగం పెద్ద కసరత్తే చేసింది. ఫిబ్రవరి 18న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష (ఫ్లీట్ రివ్యూ-2026), 19న ఇంటర్నేషనల్ సిటీ పరేడ్, మిలన్, 20న 'ఐయాన్స్ కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మన దేశంలో ఉన్న యుద్ధనౌకల శక్తి సామర్థ్యాలను ఒకచోట సమీక్షించడాన్నే ఫ్లీట్ రివ్యూ అంటారు. ప్రతి ఏటా రాష్ట్రపతి ఆధ్వర్యంలో త్రివిధ దళాలకు ఈ సమీక్ష నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అనంతర కాలంలో సముద్ర రక్షణ రంగ సామర్థ్యాలు ప్రదర్శించడానికి, ఇతర దేశాల నౌకా దళాలతోనూ సంబంధాలు బలపర్చుకునేందుకు ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు ఎదిగింది. ప్రపంచ దేశాల నుంచి వచ్చిన నావికా సిబ్బందితో బీచ్ రోడ్డులో ప్రత్యేక పరేడ్‌ను నిర్వహిస్తారు. భాగస్వామ్య దేశాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ నెల 17న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విశాఖ చేరుకుంటారు. 18న ఫ్లీట్ రివ్యూలో పాల్గొననున్నారు. 2016లో 51 దేశాలు ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి. 10 ఏళ్ల తర్వాత మళ్లీ విశాఖ వేదికైంది. ఈసారి జరుగుతున్న ఫ్లీట్ రివ్యూలో 70 దేశాలు పాల్గొననున్నాయి. మిత్రదేశాల నౌకా దళాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను, సమన్వయాన్ని బలోపేతం చేయడమే 'మిలన్' లక్ష్యం. ఈ కార్యక్రమానికి 137 దేశాలను ఆహ్వానించాయి. సమాచారం మేరకు 70 దేశాలు వరకు పాల్గొంటున్నట్లు అధికార వర్గాల తెలియజేశాయి. మిలన్ విన్యాసాలు 2 దశల్లో నిర్వహిస్తారు. తొలుత 19న హార్బర్ ఫేజ్‌లో అనగా తీరంలో, 21 నుంచి సీ ఫేజ్‌లో అనగా సముద్రంలో విన్యాసాలు నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తి చేశారు. ఈనెల 19న సాయంత్రం ఆర్కే బీచ్ రోడ్డులో 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్' నిర్వహిస్తారు. వివిధ దేశాల నౌకా దళాల కవాతు ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రపంచ దేశాల సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తాయి. ఈ కవాతు బీచ్ రోడ్డులోని పార్క్ హోటల్ నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు నిర్వహిస్తారు. భారత నౌకాదళ ఫైటర్ జెట్స్, పారాచూట్లు, హెలికాప్టర్లతో ఆకాశంలో అద్భుత విన్యాసాలు ప్రదర్శించనున్నారు. ఆ తర్వాత నౌకాదళ లేజర్ షోలు, బ్యాండ్ ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. ఈనెల 20న 'ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం కాన్ క్లేవ్ ఆఫ్ చీఫ్స్' నిర్వహించనున్నారు. ఫ్లీట్ రివ్యూ, మిలాన్‌ల కోసం జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు సిద్ధం చేసింది. 7,000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. 64 డ్రోన్లతో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు జీవీఎంసీ ఆధ్వర్యంలో 119 అభివృద్ధి, సుందరీకరణ పనులను రూ.19 కోట్లతో చేపట్టి పూర్తి చేశారు. ఆర్కే బీచ్‌లో ప్రధాన ప్రాంగణం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రముఖులు, వీఐపీలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీక్షకులు విన్యాసాలు చూసేందుకు గ్యాలరీలు సిద్ధం చేస్తున్నారు.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఐఎఫ్ఆర్‌కు ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ ఆహ్వానించారు. ఈ ఫ్లీట్ రివ్యూలో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ విక్రాంత్, ఐఎన్ఎస్ నీలగిరి, ఢిల్లీ, విశాఖ, రాజ్‌పుత్, శివాలిక్, ఆర్నాలా, బ్రహ్మపుత్ర, తల్వార్ తరగతికి చెందిన స్వదేశీ పరిజ్ఞానంతో చేసిన యుద్ధ నౌకలు, అణు జలాంతర్గాములతో పాటు వివిధ దేశాలకు చెందిన దాదాపు 23 యుద్ధనౌకలు పాల్గొననున్నాయి. అందుకు తగ్గట్లు సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి చేశారు.

# బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం ఏప్రిల్ నుంచి అమల్లోకి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15**



భారత్, బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుంది. ఈ ఒప్పందం ఏప్రిల్ నుంచి అమల్లోకి వస్తుందని ఆశిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. గతేడాది జూలై 24న ఇరు దేశాలు సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ)పై సంతకం చేశాయి. 2030 నాటికి 56 బిలియన్ డాలర్ల వాణిజ్యాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగింది. ఇది అమల్లోకి వస్తే చాక్లెట్లు, బిస్కెట్లు, సౌందర్య సాధనాలు వంటి వస్తువులపై సుంకాలు తగ్గనున్నాయి. అంతేకాదు స్కాచ్ విస్కీపై 150 శాతం ఉన్న సుంకం 75 శాతానికి తగ్గనుంది. 2035 నాటికి 40 శాతానికి తగ్గిస్తారు. ప్రస్తుతం 110శాతం ఉన్న సుంకాలను రానున్న ఐదేళ్లలో 10శాతానికి తగ్గించనున్నారు. ఇవన్నీ దశలవారీగా అమలు కానున్నాయి. ఇక భారత్‌కు చెందిన వస్త్రాలు, పాదరక్షలు, రత్నాలునగలు, క్రీడా సామగ్రి, బొమ్మలు వంటి ఉత్పత్తులను యూకేకు ఎగుమతి చేయడానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయ ఉత్పత్తులను కూడా పన్నుల సుంకాలు లేకుండా ఎగుమతి చేసే లభించనుంది. ఈ ఒప్పందంతో దేశంలోని చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం కలుగుతుందని భావిస్తున్నారు. అయితే ఈ ఒప్పందం అమలు కావడానికి ముందు యూకే పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంది. ఇటీవల యూకే పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్ ఈ ఒప్పందంపై చర్చించింది. ఈ సందర్భంగా వాణిజ్య శాఖ మంత్రి క్రిస్ బ్రయంట్ మాట్లాడారు. ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య చారిత్రాత్మక విజయమన్నారు. ఈ ఒప్పందాన్ని అమలు చేయడానికి ముందు రెండు సభల్లో చర్చలు, సమీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు.

## జమ్మూకశ్మీర్‌లో భారీ హవాలా రాకెట్

# 8 వేల నకిలీ బ్యాంకు ఖాతాలు సీజ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15**



జమ్మూకశ్మీర్‌లో భారీ హవాలా రాకెట్ వ్యవస్థను అధికారులు ఛేదించారు. ప్రపంచ వ్యాప్త స్కామ్ నెట్‌వర్క్‌లకు ఆర్థిక వెన్నెముకగా నిలుస్తూ, జమ్మూకశ్మీర్‌లో విస్తరిస్తున్న 'మ్యూల్ అకౌంట్స్' దందాను బయటపెట్టారు. జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న 8 వేలకు పైగా మ్యూల్ ఖాతాలను అధికారులు సీజ్ చేశారు. మనీలాండరింగ్ నేరగాళ్లు ఈ వ్యవస్థను మూడేళ్లుగా నడిపిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఖాతాల ద్వారా మళ్లించిన నిధులను వేర్పాటువాదం, దేశ వ్యతిరేక కార్యకలాపాల కోసం మళ్లించి ఉంటారని అనుమానిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును చట్టబద్ధమైనదిగా చూపించడానికి ఇతరుల బ్యాంక్ ఖాతాలను ఉపయోగించడమే 'మనీ మ్యూలింగ్'. ఈ ఖాతాలను నిర్వహించే వారిని 'మనీ మ్యూల్స్' అంటారు. ఖాతాదారులకు తెలియకుండా లేదా వారికి కొంత కమీషన్ ఆశచూపిన నేరగాళ్లు తమ గుర్తింపు బయటపడకుండా ఈ ఖాతాలను నిర్వహిస్తున్నారు. 2017లో ఎన్ఐఏ కశ్మీర్‌లోని ఉగ్రవాద సంస్థల నిధుల సేకరణ నెట్‌వర్క్‌ను బట్టబయలు చేయడంతో అక్రమార్కులు ఈ 'డిజిటల్ హవాలా'మార్గాన్ని ఎంచుకున్నారని అంటున్నారు. ఈ ఖాతాలను సైబర్ నేరాల గొలుసులో అత్యంత బలహీనమైన, అత్యంత కీలకమైన లింక్ అని వారు చెబుతున్నారు. ఎందుకంటే నకిలీ ఖాతాలు లేకుండా, దోచుకున్న సొమ్మును జాడ దొరకని క్రిప్టోకరెన్సీ రూపంలోకి మార్చడం అసాధ్యమని పేర్కొంటున్నారు. డబ్బు ఆశతో నేరగాళ్లకు తమ బ్యాంకు ఖాతాలను అప్పగించే వారు బాధితులు మాత్రమే కాదు, నేరగాళ్లకు వంతపాడుతున్నట్లేనని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# రోదసిలో నిఘా యుద్ధం!

- అంతరిక్షంలో ఉపగ్రహాలతో దేశాల నిఘా యుద్ధం
- వైరి దేశాల శాటిలైట్లపై దృష్టి సారించిన వైనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15**



జేమ్స్‌బాండ్ సినిమాల్లో హీరో అలవోకగా ఖండాలన్నీ చుట్టేస్తుంటాడు. చట్టవ్యతిరేక, విద్రోహ సంస్థల గుట్టుమట్లు రట్టుచేసి భారీ ఉపద్రవాలను అడ్డుకుంటాడు. శత్రువుల రహస్య స్థావరాలను నేలమట్టం చేస్తుంటాడు. ఈ నిఘా పోరు 21వ శతాబ్దపు వాస్తవిక ప్రపంచంలో భూమిని దాటేసి ఏకంగా అంతరిక్షానికి చేరింది! ఇంతకాలం నేలల తేమ శాతం, అతివృష్టి, అనావృష్టి, భూకంపాలు తదితరాలపై అధ్యయం చేస్తూ వచ్చిన ఉపగ్రహాలు నిఘా కార్యకలాపాల్లో తలమునకలు అవుతున్నాయి. వైరి దేశాల ఉపగ్రహాలపై కన్నేస్తున్నాయి. ఏ సమయంలో ఏ దేశంపై ఎందుకు తిరగాడుతున్నాయో కూపీ లాగుతున్నాయి. ప్రధాన దేశాలన్నీ దాదాపుగా ఇదే బాటపట్టడంతో ఇప్పుడు అంతరిక్షంలో సరికొత్త శాటిలైట్ నిఘా యుద్ధానికి తెర లేచింది. బెంగళూరుకు చెందిన దిగంతర సంస్థ ఒకటి ఇటీవల ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ శాటిలైట్ల జాడను విజయవంతంగా కనిపెట్టడం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన అజిస్టా స్పేస్ సంస్థ ఏకంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం( ఐఎస్ఎస్) ఎప్పుడు, ఎక్కడ తిరుగుతోందో కనిపెట్టి ఔరా అనిపించింది. వీటిని ఒకరకంగా ఇతర ఉపగ్రహాలపై నిఘా ఘటనలుగానే చెప్పొచ్చు. శత్రు ఉపగ్రహాల జాడను కనిపెట్టేందుకు సరికొత్త 'స్పేస్ సిచ్యువేషనల్ అవేర్‌నెస్' (ఎస్ఎస్ఏ) పరిజ్ఞానం ఇప్పుడు కీలకంగా మారింది. రెండు ఉపగ్రహాలు పొరపాటున ఢీకొనే ఆస్కారాన్ని తప్పించడమే గాక వాటి సిగ్నళ్లను జామ్ చేయడం, శాటిలైట్‌ను ధ్వంసం చేయడాన్ని నిలువరించడం కోసం ముందు ప్రత్యర్థి ఉపగ్రహాలు ఎక్కడున్నాయో కనీసం పక్కాగా తెలిసి ఉండాలి. ఈ కారణంగా కూడా నింగిలో నిఘా నేత్రాన్ని తెరవాల్సిన అనివార్యత దేశాలకు ఏర్పడిందని ఇండియన్ స్పేస్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) ఏకే భట్ అన్నారు. ఈ నేపథ్యంలో 'స్పైయింగ్ ఇన్ స్కై' ఇప్పుడిక ఎంతమాత్రమూ సైన్స్‌ఫిక్షన్ స్థాయికి పరిమితం కాలేదు. భూమిపై జేమ్స్‌బాండ్ చేసి పనినే ఇప్పుడు ఆకాశంలో కృత్రిమ ఉపగ్రహాలు విస్తృతస్థాయిలో చేయబోతున్నాయి. ఇందులో ఆధిపత్యం ఎవరితో భవిష్యత్తులో తేలిపోనుంది. "కమ్యూనికేషన్, సైనిక, పౌర, పరిశోధనావసరాల కోసం ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నా అవి రహస్య పనులనూ చేస్తున్నాయి. ఇతర దేశాల ఉపగ్రహాలు భారత్‌లోని ఏఏ భూభాగాలపై ఎందుకు తిరుగుతున్నాయో కచ్చితంగా మనకు తెల్సి ఉండాల్సిందే. ఇది నిఘా, వ్యూహాత్మక ఆపరేషన్లకు అత్యంత కీలకం. అందుకే శత్రు దేశాల ఉపగ్రహాలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఏర్పడింది" అని అజిస్టా స్పేస్‌లో స్పేస్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్ విభాగ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భరత్ సింహా రెడ్డి చెప్పారు. "ఉక్రెయిన్‌రష్యా యుద్ధం మొదలు ఆపరేషన్ సిందూర్‌దాకా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలకు కీలక సమాచారం ఉపగ్రహాల నుంచే అందింది. కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, నేవిగేషన్, టార్గెట్ ఇలా అన్ని విభాగాలను పటిష్టంచేయడంలో శాటిలైట్లే కీలక పాత్ర పోషించాయి" అని దిగంతర సీఈఓ, వ్యవస్థాపకులు అనిరుధ్ శర్మ అన్నారు. స్పేస్ సిచ్యువేషనల్ అవేర్‌నెస్ (ఎస్ఎస్ఏ)లో ప్రైవేట్ భాగస్వాములను ప్రోత్సహిస్తూ భారత్ అంతర్జాతీయ నిఘా సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. ఏటా ఆరు నుంచి పది ఉపగ్రహాలను తయారు చేసేలా అజిస్టా సంస్థ కొత్త ఎలక్ట్రోఆప్టికల్ పేలోడ్ తయారీ కర్మాగారాన్ని నిర్మిస్తోంది. ఇది 2027 ద్వితీయార్ధంలోపు ప్రారంభం కావచ్చు. శత్రువులు ప్రయోగించే క్షిపణుల జాడను శాటిలైట్ ద్వారా గుర్తించే కొత్త ఉపగ్రహాన్ని 2027లోపు ప్రయోగిస్తామని ఈ సంస్థ తెలిపింది. అంతరిక్షంలో అర్లీ వార్నింగ్ సిస్టమ్‌ను ఇది మరింత పటిష్టపరచనుంది. సాంప్రదాయకంగా భూతలంపై రాడార్ వ్యవస్థలు, ఆకాశంలో చక్కర్లు కొట్టే నిఘా విమానాలకు తోడుగా ఇప్పుడు అంతరిక్షంలోనూ నిఘా ఉపగ్రహాల రాకతో భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కాబోతోంది.



# ప్యాకేజ్డ్ ఆహారంపై 'హెచ్చరిక' ఉండాల్సిందే!

- ఆరోగ్యం ప్రాథమిక హక్కు.. రాజీపడే ప్రసక్తే లేదు
- ఎఫ్ఎస్ఎస్ ఏఐకు సుప్రీంకోర్టు స్పష్టీకరణ

ప్రజల ఆరోగ్యంతో ఆటలాడొద్దని సుప్రీంకోర్టు ఎఫ్ఎసఎసఏను హెచ్చరించింది. ఆరోగ్యం ప్రజల ప్రాథమిక హక్కు అని స్పష్టం చేసింది. ప్రజారోగ్యం విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని తేల్చిచెప్పింది. ఇకపై ప్యాకేజ్డ్ ఆహారంపై 'హెచ్చరిక' ముద్ర తప్పనిసరిగా ఉండాల్సిందేని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎసఎసఏఐ)ను ఆదేశించింది. ప్యాకెట్లలోని ఆహారంలో అధిక చక్కెర, ఉప్పు, కొవ్వుకు సంబంధించి వినియోగదారుడికి అర్థమయ్యేలా ప్యాకెట్ ముందు భాగంలోనే స్పష్టమైన హెచ్చరికల లేబుళ్లు తప్పనిసరి చేయాలని పేర్కొంది. ప్యాకేజ్డ్ ఫుడ్‌కు సంబంధించి '3ఎస్ అండ్ అవర్ హెల్త్ సొసైటీ' దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలు ఇచ్చింది. ప్యాక్ చేసిన ఆహార పదార్థాల్లో చక్కెర, ఉప్పు, కొవ్వు పదార్థాలు ఎంతమేర ఉన్నాయో తెలిపే 'ముందు వైపు హెచ్చరిక లేబుళ్ల' విషయంలో ఎఫ్ఎసఎసఏఐ దాఖలు చేసిన అఫిడవిట్‌పై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్యాకెట్లపై స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పేర్కొంది. పిటిషనర్ తరఫు న్యాయవాదివాదిస్తూ.. ప్యాకెట్లపై చక్కెర, సోడియం, కొవ్వుల మోతాదు గురించి బోల్డ్ అక్షరాలతో హెచ్చరికలు ఉంటేనే ప్రజలు అప్రమత్తం అవుతారని కోర్టుకు తెలిపారు. ఈ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం.. కేవలం చర్చలు, కాలక్షేపం చేయొద్దని ఎఫ్ఎ స్ఎసఏఐకి సూచించింది.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వే జోన్?

**హైదరాబాద్, ఫిబ్రవరి 15**

దక్షిణమధ్య రైల్వే పునర్విభజన ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. కొత్త రైల్వే జోన్‌కు అపాయింటెడ్ డేను కేంద్ర ప్రభుత్వం తొందరలోనే ప్రకటించనున్నట్టు తెలిసింది. ఏప్రిల్ 1 నుంచి నూతన రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభింపజేయాలని రైల్వేశాఖ భావిస్తున్నట్లు ద.మ.రైల్వే వర్గాలకు సంకేతాలు అందినట్లు సమాచారం. ఇది అమల్లోకి వస్తే ఆరు డివిజన్లతో సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న ద.మ.రైల్వే జోన్ సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లకే పరిమితం అవుతుంది. మిగతా విజయవాడ, గుంటూరు, గుంతకల్లుతో పాటు తూర్పు కోస్తా జోన్‌లోని కొంతభాగంతో కలిపి కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్‌తో కలిపి దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటవుతుంది. కొత్త జోన్‌కు ఏప్రిల్ 1 అపాయింటెడ్ డే అంటే.. ఇంకా ఆరు వారాలే ఉంది. కొత్త జోన్ ప్రారంభానికి ఇంత తక్కువ సమయం సాంకేతికంగా సరిపోతుందా అన్న కోణంలోనూ రైల్వేబోర్డులో చర్చ జరిగినట్లు తెలిసింది. సాధ్యాసాధ్యాలపై కొద్దిరోజుల్లోనే స్పష్టత వస్తుందని.. నెలాఖరుకల్లా కొత్త జోన్ అపాయింటెడ్ డేపై నోటిఫికేషన్ రావచ్చంటూ ద.మ.రైల్వే ప్రధాన కార్యాలయం అధికారులు అంటున్నారు. డివిజన్ల వారీగా విభజన, సరిహద్దుల్లో మార్పులు చేర్పులు, ఆదాయ వ్యయాలు, రైళ్ల నిర్వహణ సహా పలు అంశాలతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రైల్వేబోర్డుకు తొమ్మిది నెలల క్రితమే చేరింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. నూతన జోన్‌కు కేంద్ర మంత్రివర్గం 2025 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. కొన్ని నెలల నుంచే కొత్త జోన్ జీఎం, విభాగాధిపతులను బోర్డు దశలవారీగా నియమిస్తోంది. గుంతకల్లు డివిజన్‌లో ఉన్న రాయచూరు-వాడి 108 కి.మీ.ల సెక్షన్ సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌కు పరిమితం కానుంది. విష్ణుపురం-పగిడిపల్లి, విష్ణుపురం-జాన్‌పహాడ్ 142 కి.మీ.ల మార్గాలు ప్రస్తుతం గుంటూరు డివిజన్‌లో ఉండగా.. అవి సికింద్రాబాద్‌కు బదిలీ అవుతాయి. 46 కి.మీ.ల మోటుమర్రి-కొండపల్లి మార్గం సికింద్రాబాద్ నుంచి విజయవాడ డివిజన్ పరిధిలోకి వెళతాయి.

# పరమేశ్వరుడికి పాగాలంకరణ

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా చీరాల మండలం హస్తినాపురానికి చెందిన పృథ్వీ సుబ్బారావు గర్భాలయ విమాన శిఖరం నుండి నవనందులను అనుసంధానం చేస్తూ పాగను అలంకరించారు. పాగాలంకరణ జరుగుతున్నంత సేపు ఆలయ ప్రాంగణం, క్షేత్ర ప్రధాన వీధులు శివనామస్మరణతో మార్మోగింది. పాగాలంకరణతో మల్లన్న పెళ్లికుమారుడు కాగా అర్ధ రాత్రి 12 గంటల సమయంలో స్వామి, అమ్మ వార్ల కళ్యాణోత్సవం కన్నులపండుగగా సాగింది. దేవదేవుని కళ్యాణ వేడుకను చూసిన భక్తులు పరవశించిపోయారు. కార్యక్రమాల్లో డీఐజీ కోయ ప్రవీణ్ పాల్గొన్నారు.

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శివరాత్రి పర్వదినం సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు ఘనంగా ప్రభోత్సవం నిర్వహించారు. అశేష జనవాహిని మధ్య ఆలయ ప్రధాన వీధిలోని గంగాధర మండపం వద్దకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో తీసుకువచ్చి పుష్పాలంకృతమైన ప్రభపై ఆశీనులజేసి విశేష పూసలు చేశారు. ఆలయ ఛైర్మెన్ పోతుగుంట రమేష్‌నాయుడు నారికేళాలు సమర్పించి ప్రభోత్సవాన్ని ప్రారంభించారు. కళ్యాణానంతరం స్వామి, అమ్మవార్లకు రథోత్సవం నిర్వహించే ముందు చండీశ్వరస్వామి క్షేత్ర వీధులను పరిశీలించేందుకు ప్రభోత్సనాన్ని నిర్వహించినట్లు ఆలయ స్థానాచార్యులు పూర్ణానంద ఆరాధ్యులు భక్తులకు వివరించారు. బ్రహ్మోత్సవాలలో తొమ్మిదో రోజైన సోమవారం సాయంత్రం ప్రధాన మాడవీధిలో రథోత్సవం నిర్వహిస్తారు. రాత్రి ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవం ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసినట్లు అధికారులు తెలిపారు.

# చమురు కొనుగోళ్లపై రాజకీయ ఒత్తిళ్లు పనిచేయవు

## భారత విదేశాంగ మంత్రి జైశంకర్

బెర్లిన్, ఫిబ్రవరి 15 : చమురు కొనుగోళ్ల విషయంలో రాజకీయ ఒత్తిళ్లు పనిచేయవని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. కొనుగోళ్లు అనేవి జాతీయ ప్రయోజనాలపై ఆధారపడి ఉంటాయని చెప్పార. జర్మనీలోని మ్యూని సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌కు జైశంకర్ హాజరయ్యారు. దీని భాగంగా ఆయన మాట్లాడుతూ... భారత్ తన వ్యూహాత్మక ప్రయోజనాలకు కట్టుబడి ఉంటుందన్నారు. ఇంధన సమస్యల విషయానికొస్తే.. ప్రస్తుతం మార్కెట్ సంక్లిష్టంగా ఉంది. భారత్‌లోని చమురు కంపెనీలు యూరప్‌తో సహా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలను కూడా పరిశీలిస్తాయి. ఖర్చులు, నష్టాలు, లభ్యతను చూసి.. వారి ప్రయోజనాలకు తగ్గట్లు నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. అమెరికా తో ఇటీవల ఇండియాకు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో భారత దిగుమతులపై సుంకాలను అమెరికా 18 శాతానికి తగ్గించింది. ఈ క్రమంలో రష్యా చమురు కొనుగోళ్ల రను నిలిపివేసేందుకు ఆ దేశం కట్టుబడి ఉందంటూ అమెరికా ప్రకటించింది.

# పీఎస్‌యూ బ్యాంకులు, ఆటో రంగాలపైనే ఇన్వెస్టర్ల ఆశలు!

**దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారమూ ఆటుపోట్లకు లోనయ్యే అవకాశముంది. గ్లోబల్ మార్కెట్ల నుంచి వరుసగా ప్రతికూల సంకేతాలే వస్తున్నాయి. యూఎస్, జపాన్ బాండు ఈల్డులు పెరగడం, వెస్ట్ఏషియాలో నెలకొన్న ఉద్రిక్తత, యుద్ధ వాతావరణం, ఐటీ షేర్లు కుప్పకూలడం వంటివి కీలకంగా మారాయి. క్రితంవారం ఐటీ సూచీ ఏకంగా 8% పతనమైంది. మీడియా, పీఎస్‌యూ బ్యాంక్స్, ఆటో, హెల్త్‌కేర్ సూచీలు రాణించాయి. ఈ నేపథ్యంలో మదుపరులు ఎంపిక చేసిన స్టాక్స్‌లోనే పెట్టుబడులు పెట్టాలి.**

**స్టాక్ రికమెండేషన్స్...**




**టెక్ మహీంద్రా:**

స్వల్ప పుల్ బ్యాక్ తర్వాత మంచి మూమెంటమ్ ప్రదర్శించిన ఈ కౌంటరుకు రూ.1830 వద్ద నిరోధం ఎదురైంది. క్రితం వారం ఐటీ సూచీ పతనం ప్రభావం దీనిపై పడింది. అయితే క్రితం సెషన్లో మెరుగ్గా రాణించి రూ.1534 వద్ద ముగిసింది. ఈ కౌంటర్లో ఇన్వెస్టర్లు రూ.1650/1720 టార్గెట్ ధరతో రూ.1500 శ్రేణిలో పొజిషన్ తీసుకోవాలి. రూ.1470 వద్ద స్టాప్ లాస్ ఉంచుకోవాలి.

**బజాజ్ ఫైనాన్స్:**

జీవితకాల గరిష్ఠం తర్వా త ఈ షేర్లలో 20 శాతం మేర దిద్దుబాటు జరిగింది. కీలకమైన రూ.932 స్థాయి వద్ద మద్దతు తీసుకొని మళ్లీ అప్ ట్రెండు బాట పట్టాయి. నిఫ్టీతో పోలిస్తే మెరుగ్గా కనిపిస్తోంది. చివరి పది సెషన్లలోనే 16 శాతం రాబడినిచ్చింది. గత శుక్రవారం రూ.1024 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.1100 టార్గెట్ ధరతో రూ.980పై స్థాయిలో కొనుగోలు చేయాలి. రూ.960 వద్ద స్టాప్ లాస్ తప్పనిసరి.

**యూబీఎల్:**

జీవితకాల గరిష్ఠ స్థాయి నుంచి 38 శాతం దిద్దుబాటుకు లోనైన ఈ షేర్లు ప్రస్తుతం దూకుడు ప్రదర్శిస్తున్నాయి. నిఫ్టీతో పోలిస్తే మెరుగ్గా రాణిస్తున్నాయి. రిలేటివ్ స్ట్రెంత్, వాల్యూమ్ అనూహ్యంగా పుంజుకున్నాయి. చివరి 13 సెషన్లలో 18% మేర రాబడినందించాయి. గత శుక్రవారం రూ.1628 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.1680 టార్గెట్ ధరతో రూ.1600 శ్రేణిలో పొజిషన్ తీసుకోవాలి. రూ. 1575 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకోవాలి.

**బయోకాన్:**

కొన్ని నెలలుగా ఈ షేర్లు రేంజు బౌండ్లో చలిస్తున్నాయి. ప్రస్తుతం ట్రయాంగిల్ ప్యాటర్న్ ఫామ్ చేశాయి. ఫలితాలు విడుదల వ్వడంతో ఇన్వెస్టర్ల ఆసక్తి పెరిగింది. రిలేటివ్ స్ట్రెంత్ మెరుగ్గా ఉంది. క్రితం సెషన్లో రూ.377 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.415/425 టార్గెట్ ధరతో రూ.370 శ్రేణిలో కొనుగోలు చేయాలి. రూ.350 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకోవాలి.

**టొరెంట్ ఫార్మా:**

జీవితకాల గరిష్ఠ స్థాయి నుం చి 40% పతన మైన ఈ షేర్లు ప్రస్తుతం టర్న్ అరౌండ్ అయ్యాయి. తిరిగి అప్ ట్రెండు బాట పట్టాయి. చివరి మూడు నెలల్లో 20% మేర రాణించాయి. రిలేటివ్ స్ట్రెంత్ మెరుగవుతోంది. గత శుక్రవారం రూ.1462 వద్ద ముగిసిన ఈ కౌంటర్లో మదుపరులు రూ.1600 టార్గెట్ ధరతో రూ.1460 వద్ద పొజిషన్ తీసుకోవాలి. రూ.1430 వద్ద స్టాప్ లాస్ ఉంచుకోవాలి.



**మూర్తినాయుడు పాదం**
నిఫ్టీ మాస్టర్, స్టాక్ మార్కెట్ అనలిస్ట్
988 555 9709



## భారీగా పెరిగిన ఎగుమతులు.. జాబితాలో మారుతి టాప్!

ఆటోమొబైల్ దిగ్గజం మారుతి సుజుకి దేశీయ అమ్మకాల్లో తన హవా కొనసాగిస్తూనే.. ఎగుమతుల్లోనూ అగ్రస్థానంలో నిలిచింది. కంపెనీ ఎక్స్‌పోర్ట్స్ వార్షిక ప్రాతిపదికన 89 శాతం పెరిగాయి. గతేడాది జనవరిలో 26,781 యూనిట్లుగా ఉండగా తాజాగా 50,716 యూనిట్లకు చేరాయి.

హ్యుందాయ్ ఎగుమతులు 21 శాతం పెరిగినప్పటికీ మొత్తం ఎగుమతుల మార్కెట్లో వాటా 20 శాతం నుంచి 18 శాతానికి పడిపోవడం గమనార్హం. అటు నిస్సాన్, ఫోక్స్‌వ్యాగన్ ఎగుమతులు కూడా 36 శాతం, 78 శాతం క్షీణించినట్లు సియామ్ గణాంకాల్లో వెల్లడైంది. భారత్ నుంచి మొత్తం ప్యాసింజర్ వెహికల్స్ ఎగుమతుల్లో తమ సంస్థ వాటా 66 శాతంగా ఉన్నట్లు మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి పది నెలల్లో కంపెనీ దాదాపు 3.6 లక్షల ప్యాసింజర్ వాహనాలను ఎగుమతి చేసినట్లు వివరించారు. ఇవి మొత్తం పీవీల ఎగుమతుల్లో 48 శాతమని రాహుల్ చెప్పారు. పరిశ్రమ ఎక్స్‌పోర్ట్స్ 7 శాతం పెరగ్గా, తమ ఎగుమతులు 32 శాతం వృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. తమ తొలి బీఈవీ అయిన ఈ--విటారా ఎగుమతులు గతేడాది ఆగస్టు నుంచి ప్రారంభం కావడం ఎక్స్‌పోర్ట్స్‌కి ఊతమిస్తోందని రాహుల్ తెలిపారు. ఇప్పటివరకు ప్రధానంగా యూరప్‌లోని 36 దేశాలకు దాదాపు 16,000 యూనిట్లను ఎగుమతి చేసినట్లు వివరించారు. 2030 నాటికి ఎగుమతుల్లో 30 శాతం వాటాను దక్కించుకోవాలని నిర్దేశించుకున్నట్లు హ్యుందాయ్ మోటర్స్ ఇండియా ఎండీ తరుణ్ గర్గ్ చెప్పారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో కొత్త అవకాశాలు లభించగలవని తెలిపారు.

## గూగుల్ పే, ఫోన్‌పే ట్రాన్సాక్షన్.. రూ.1000 దాటితే ఫీజులా?

దేశంలో యూపీఐ వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. ప్రతి రోజూ లెక్కకు మించిన నగదు లావాదేవీలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో రూ. 1000 కంటే ఎక్కువ మొత్తం యూపీఐ ద్వారా ట్రాన్సాక్షన్ చేస్తే సర్వీస్ ఛార్జీలు వసూలు చేయనున్నట్లు ఒక వార్త వైరల్ అవుతోంది. దీంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. రూ.1000 కంటే ఎక్కువ ట్రాన్సాక్షన్ చేస్తే.. సర్వీస్ ఛార్జీలు వసూలు చేస్తున్నారనే వార్తలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (చీూజ×) ఖండించింది. ప్రస్తుతం వ్యక్తుల మధ్య లేదా వ్యక్తులు - వ్యాపారాలు మధ్య జరిగే యూపీఐ లావాదేవీలకు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదని వెల్లడించింది. డిజిటల్ ఇండియా లక్ష్యాన్ని దెబ్బతీసే ఎలాంటి ఛార్జీల ు వసూలు చేయడం లేదు. ఇలాంటి వార్తలను ఎవరూ నమ్మొద్దని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. 2026-27 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఖూ× ు =భూఖఎ డెబిట్ కార్డ్ లావాదేవీలకు మద్దతు ఇవ్వడానికి రూ. 2,000 కోట్లు కేటాయించింది.




## యూఎస్ఏకు మరో విజయం.. అదే జరిగితే పాక్ ఇంటికే..!

టీ20 ప్రపంచకప్ 2026లో యూఎస్ఏ మరో విజయం సాధించింది. ఇప్పటికే నెదర్లాండ్స్‌పై గెలుపొందిన అమెరికా.. తాజాగా (ఫిబ్రవరి 15) నమీబియాను కూడా మట్టికరిపించి, పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరింది. యూఎస్ఏకు సూపర్-8కు చేరే అవకాశాలు చాలా స్వల్పంగా ఉన్నప్పటికీ.. ఈ రెండు విజయాలు భారీ ఊరట కలిగిస్తాయి. ఎందుకంటే ఈ జట్టు ఆడుతున్నది రెండో ప్రపంచకప్పే అయినా, పలు చిరస్మరణీయ విజయాలు సాధించి, చిన్న జట్లలో మేటి జట్టుగా పేరు తెచ్చుకుంది. తమ కంటే ముందు నుంచే ప్రపంచకప్ ఆడుతున్న నెదర్లాండ్స్, నమీబియా లాంటి జట్లను ఓడించడం యూఎస్ఏను ప్రత్యేకంగా నిలుపుతుంది. గత ఎడిషన్‌లో (2024) ఈ జట్టు, వారి కంటే చాలా రెట్లు మెరుగైన పాకిస్తాన్‌ను ఓడించి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఎడిషన్‌లోనూ యూఎస్ఏ నుంచి ఆ స్థాయి ప్రదర్శన ఆశించినప్పటికీ వీలు పడలేదు. అయితే పాక్‌తో పాటు భారత్‌కు కూడా టఫ్ ఫైట్ ఇచ్చి అభిమానుల మనసులు గెలుచుకుంది. ఈ ఎడిషన్‌లోనూ యూఎస్ఏకు సూపర్-8కు చేరుకునే అవకాశాలు లేకపోలేదు. పాక్.. భారత్, నమీబియా చేతుల్లో ఓడితే యూఎస్ఏకు సూపర్-8 బెర్త్ దక్కే అవకాశం ఉంది. ఇది జరిగితే పాక్, యూఎస్ఏ ఖాతాల్లో తలో నాలుగు పాయింట్లు ఉంటాయి. అప్పుడు పాక్ కంటే మెరుగైన రన్‌రేట్ కలిగి ఉంటే, యూఎస్ఏ సూపర్-8కి అర్హత సాధిస్తుంది. ఇలా జరగడం కష్టమైనా, అవకాశాలను మాత్రం తీసి పారేయడానికి వీల్లేదు. ఎందుకంటే భారత్, నమీబియాకు పాక్‌ను ఓడించేందుకు చాలా అవకాశాలు ఉన్నాయి. నమీబియాకు గతంలో వారి కంటే మెరుగైన జట్లకు షాకిచ్చిన అనుభవం ఉంది. ఇది మరోసారి రిపీటైతే మాత్రం యూఎస్ఏ సూపర్-8కు, పాక్ ఇంటికి చేరతాయి. యూఎస్ఏ-నమీబియా మ్యాచ్ విషయానికొస్తే.. ఈ మ్యాచ్‌లో యూఎస్ఏ 31 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసి భారీ స్కోర్ (199-4) చేసిన యూఎస్ఏ.. ఆతర్వాత లక్ష్యాన్ని విజయవంతంగా కాపాడుకుంది. యూఎస్ఏ తరఫున బ్యాటింగ్‌లో కెప్టెన్ మోనాంక్ పటేల్ (52), సంజయ్ కృష్ణమూర్తి (68 నాటౌట్) రాణించారు. నమీబియా బౌలర్లలో మైబర్గ్, కెప్టెన్ ఎరాస్మస్ తలో 2 వికెట్లు తీశారు. అనంతరం నమీబియా యూఎస్ఏ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 168 పరుగులు మాత్రమే చేయగలిగింది. యూఎస్ఏ బౌలర్లు నమీబియా బ్యాటర్లను కట్టడి చేశారు. స్కాల్విక్ 2, శుభమ్ రంజనే, నేత్రావల్కర్, అలీ ఖాన్ తలో వికెట్ తీశారు. నమీబియా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ స్టీన్‌కా?ంప్ (58) ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు.



## అప్పుడు సచిన్.. ఇప్పుడు కిషన్

శివరాత్రి.. భారత్-పాకిస్థాన్ మ్యాచ్.. ఈ రెండూ కలిపి చదువుకుంటే ముందుతరం క్రికెట్ అభిమానులకు 23 ఏళ్ల ముందు ఓ అద్భుత జ్ఞాపకం కళ్ల ముందు కదలాడుతుంది. 2003 వన్డే ప్రపంచకప్‌లో భారత్, పాక్ మ్యాచ్ జరిగింది మార్చి 1న, శివరాత్రి రోజే. అప్పుడు భారత్ ముందు 274 పరుగుల లక్ష్యం నిలిచింది. ఆ రోజుల్లో అన్ని పరుగుల ఛేదన అంటే సవాలే. కానీ సచిన్ తెందుల్కర్ (75 బంతుల్లో 98) శివమెత్తడంతో పాక్ బౌలింగ్ కకావికలమైపోయింది. షోయబ్ అక్తర్, వకార్ యూనస్ లాంటి మేటి పేసర్ల బౌలింగ్‌లో మాస్టర్ ఆడిన అప్పర్‌కట్‌లను, మొత్తంగా ఆ ఇన్నింగ్స్‌ను, ఆ మ్యాచ్‌ను అభిమానులు అంత సులువుగా మరిచిపోలేరు. ఆదివారం మళ్లీ శివరాత్రి రోజే ప్రపంచకప్ (టీ20)లో భారత్, పాక్ తలపడ్డాయి. సచిన్ ఇన్నింగ్స్‌తో పోల్చలేం కానీ.. ఇషాన్ కిషన్ మెరుపు బ్యాటింగ్‌తో పాక్ బౌలింగ్‌ను ఆటాడుకున్నాడు. భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

## నేపాల్‌పై ఘనవిజయం

ముంబయి: టీ20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ దూసుకుపోతోంది. వరుసగా మూడో విజయం సాధించిన ఈ మాజీ ఛాంపియన్ ఈసారి సూపర్-8కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. ఆదివారం వాంఖడే స్టేడియంలో జరిగిన గ్రూపు-సి పోరులో విండీస్ 9 వికెట్ల తేడాతో నేపాల్‌ను చిత్తు చేసింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' జేసన్ హోల్డర్ (4/27) విజృంభించడంతో మొదట నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులే చేసింది. దీపేంద్రసింగ్ ఐరీ (58; 47 బంతుల్లో 3ఐ4, 3ఐ6) ఆదుకోవడంతో నేపాల్ ఆ మాత్రం స్కోరు చేయగలిగింది. అనంతరం విండీస్ 15.2 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి అలవోకగా లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ షై హోప్ (61 నాటౌట్; 44 బంతుల్లో 5ఐ4, 3ఐ6), హెట్‌మయర్ (46 నాటౌట్; 32 బంతుల్లో 4ఐ4, 2ఐ6) రెండో వికెట్‌కు అజేయంగా 91 పరుగులు జోడించి జట్టుకు విజయాన్ని అందించారు. అగ్రస్థానంలో విండీస్: గ్రూపు-సిలో మూడు విజయాలతో అగ్రస్థానంలో నిలిచిన వెస్టిండీస్ (6 పాయింట్లు) మిగతా మ్యాచ్‌ల ఫలితాలతో సంబంధం లేకుండా సూపర్-8కు అర్హత సాధించింది. ఇంగ్లాండ్ (4), స్కాట్లాండ్ (2), ఇటలీ (2) పట్టికలో వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ గ్రూపులో మరో జట్టుకు మాత్రమే ఆరు పాయింట్లు సాధించే అవకాశముండటంతో విండీస్ బెర్తు ఖాయమైంది. మూడు మ్యాచ్‌ల్లో 4 పాయింట్లతో ఉన్న ఇంగ్లాండ్ రేసులో ముందుంది. ఆ జట్టు తన చివరి మ్యాచ్‌లో ఇటలీని ఢీకొంటుంది.




## రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీల్లో గుడ్లవల్లేరు విద్యార్థుల ప్రతిభ

ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తెనాలి (గుంటూరు జిల్లా) ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీలలో రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ కళాశాలల మధ్య క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్, గుడ్లవల్లేరు విద్యార్థులు పాల్గొన్న రెండు విభాగాలు బాలికల వాలీబాల్, ఖో-ఖోలలో విజేతలుగా నిలవడమే కాకుండా అద్భుతమైన ఆటతీరుతో అందరి ప్రశంసలు పొందారు. విజేతలుగా నిలిచిన బాలికల జట్లకు నిర్వాహకులు వాలీబాల్ విజేతలకు రూ.10 వేల రూపాయలు, ఖో-ఖో



విజేతలకు రూ.10 వేలు నగదుతో పాటు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ క్రీడా పోటీల్లో తమ కళాశాల బాలికల జట్టు విజేతలుగా నిలవడం ఎంతో గర్వకారణమని అన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థినులుకు శిక్షణను అందించిన ఫీజికల్ డైరెక్టర్ వి.శ్రీనివాసరావుని, సహాయ ఫిసికల్ డైరెక్టర్ ఎమ్.భవదీప్‌లను పాలిటెక్నిక్ యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు , సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వి.సత్యనారాయణ రావు , కో -- సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వి.రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్.ఎస్.ఎస్.వి.ం ామాంజనేయులు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, వివిధ విభాగాల శాఖాధిపతులు అభినందించారు.

# విశ్వజ



## చుండ్రు సమస్య వేధిస్తోందా? ఇలా ట్రై చేయండి!

### చుండ్రు వదలాలంటే... హెయిర్ కేర్

వేసవిలో చెమట ఎక్కువగా ఉండటం, వాతావరణ కాలుష్యం కారణంగా జుట్టు సమస్యలు వేధిస్తాయి. చెమట, ధూళికారణంగా జుట్టుకి తొందరగా మురికిపడుతుంది. అందువల్ల తరచు తలస్నానం చేయాలి. అలా తలస్నానం చేయకపోవడం వల్ల అంతకుముందు చుండ్రు లేనివారికి చుండ్రు వచ్చే అవకాశం ఉంది. ముందే చుండ్రు ఉన్నవారిని ఆ సమస్య మరింతగా వేధిస్తుంది. చుండ్రు సమస్యను తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలున్నాయి. రెండు టీ స్పూన్‌ల నిమ్మరసాన్ని తీసుకుని ఒక టీస్పూన్ రసాన్ని తలకు (జుట్టు కుదుళ్లకు) పట్టించి పది నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. మరొక టీ స్పూన్‌ల రసంలో కప్పు నీటిని కలిపి తలస్నానం పూర్తయిన తర్వాత తల మీద (స్కాల్ప్‌కు పట్టేలా) పోసుకోవాలి. వారం పాటు తలకు ఆలివ్ ఆయిల్ రాస్తే చుండ్రు వదులుతుంది. రోజూ తలస్నానం చేసే వాళ్లు రాత్రి పడుకునే ముందు ఆలివ్ ఆయిల్ పెట్టి ఉదయం తలస్నానం చేయవచ్చు. లి రెండు టేబుల్ స్పూన్‌ల ల కొబ్బరి నూనెలో అంతే మోతాదు నిమ్మరసం కలిపి తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. మర్దన చేసిన తర్వాత ఇరవై నిమిషాలకు మామూలు షాంపూ లేదా కుంకుడుకాయ రసంతో తలస్నానం చేయాలి. టేబుల్ స్పూన్‌ల మెంతులను రాత్రి నానబెట్టి ఉదయం మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసి అందులో నిమ్మరసం (ఒక కాయ) కలిపి తలకు పట్టించాలి. అరగంట తర్వాత తలస్నానం చేయాలి. తలకు మెంతుల పేస్ట్ పెట్టినప్పుడు కొద్దిగా తేమగా ఉండగానే తలస్నానం చేయాలి. పూర్తిగా ఎండి?ోయే వరకు ఉంచితే జుట్టుకు పట్టేసిన మెంతుల పేస్టును వదిలించడం కష్టం. కప్పు పుల్లటి పెరుగులో టీ స్పూన్‌ల నిమ్మరసం కలిపి తలకు పట్టించాలి. ఆరిన తర్వాత తలస్నానం చేయాలి. చుండ్రును వదిలించడంలో వేపాకు కూడా బాగా పని చేస్తుంది. వేపనూనె తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. వేప నూనె లేక?ోతే వేపాకు రసం పట్టించి మర్దన చేయవచ్చు.

## నెయ్యిని తీసుకుంటే బోలెడన్ని లాభాలు!



మనం తినాలనిపించినప్పుడో లేదా ఘుమఘుమలాడే వేడివేడి పప్పులో నెయ్యి వేసుకుంటే ఆ రుచే వేరు. ఏడాది పొడవునా కొందరూ నెయ్యి వేసుకుని తింటుంటారు. అయితే ఆరోగ్య నిపుణులు మాత్రం వేసవిలో కచ్చితంగా ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం మంచిదని చెబుతున్నారు. అసలు ఈ వేసవిలో దాహం దాహం అంటుంది వాతావరణం. అలాంటి ఈ టైంలో నెయ్యి వేసుకంటే అమ్మో దాహమే దాహంగా ఉంటుంది కదా మరీ ఇలా ఎలా చెబుతున్నారు? రీజన్ ఏంటీ తదితరల గురించి సవివరంగా చూద్దాం. శీతాకాలం లేదా వేసవికాలంలో నెయ్యిని తరుచుగా తీసుకుంటాం గానీ వేసవిలోనే దీన్ని ఎక్కువగా తీసకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే..? నెయ్యిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, సీలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి కణజాలాలకు పోషణనిస్తాయి. పైగా అవయవాల పనితీరుని మెరుగుపరుస్తుంది. శరీరం వేడిని తగ్గించడంలో నెయ్యికి మించిది మరొకటి లేదు. శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు కోసం నెయ్యిని రోజువారి అల్పాహారంలో తీసుకోవడం మంచిది. ఈ ఆరోగ్యకరమై కొవ్వులు శరీరంలో పోషకాలను గ్రహించడానికి ముఖ్యమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. నెయ్యిలో మాయిశ్చరైజింగ్ గుణాలు శరీరాన్ని హైడ్రేటింగ్ ఉంచడంలో సహాయపడతాయి. నెయ్యి తీసుకోవడంలో శరీరం మృదువుగా ఉంలేలా లోపలి నుంచి పోషణ ఇస్తుంది. ముఖ్యంగా వేసవిలో శరీరం సులభంగా డీహైడ్రేట్ అయినప్పుడు నెయ్యి తీసుకోవడం వల్ల చర్మం తేమగా, మృదువుగా ఉంటుంది. మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మనల్ని వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. అంతేగాదు దీనిలో ఉండే బ్యూట్రిక్ యాసిడ్, స్వల్పకాలిక కొవ్వు ఆమ్లం, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, శరీరం జీర్ణక్రియను మెరుగుపరచడానికి, పోషకాలను గ్రహించడంలో సహాయపడటానికి నెయ్యి ఉత్తమమైన ఆహారాలలో ఒకటిగా చెప్పవచ్చు. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరాన్ని చల్లగా ఉంచడమే గాక మనస్సు కూడా ప్రశాంతంగా ఉంటుంది. ఎందుకంటే..? నెయ్యి మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని శాంతపరిచే ప్రభావాన్ని అందిస్తుంది. నెయ్యి రుచిలో తీపి, చల్లని స్వభావం కలిగి ఉంటుంది. ఇది హాట్‌గా ఉండే వేసవి కాలంతో శరీరాన్ని చల్లగా ఉంచడంలో నెయ్యి ది బెస్ట్ అని చెప్పొచ్చు.

# వైట్‌హౌస్‌కు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసిన భారత సంతతి ఇంజనీర్! ఎవరీమె..?

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శరవేగంగా విస్తరిస్తోంది. అన్నిరంగాల్లో దీని హవానే నడుస్తుంది అన్నంతగా సరికొత్త టెక్నాలజీతో దూసుకుపోతుంది. అలాంటి టెక్నాలజీని అమెరికా శ్వేతసౌధానికి పరిచయం చేసింది మన భారత సంతి అమెరికన్ ఆరతి ప్రభాకర్. అక్కడ ఆమె కీలకమైన బాధ్యతలు చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా కూడా చరిత్ర సృష్టించింది. ఎవరీ ఆరతీ ప్రభాకర్? ఆమె నేపథ్యం ఏంటంటే..ఇంజనీర్ కమ్ సామాజిక కార్యకర్త అయిన ఆరతి ప్రభాకర్ భవిష్యత్తులో ఏఐ హవా గురించి వైట్‌హౌస్‌లో పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 2022లో ఆరతిని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వైట్ హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ(ఓఎస్‌టీపీ) డైరెక్టర్ అండ్ సైన్స్ అడ్వైజర్‌గానూ నియమించారు. దీంతో ఆరతి ఈ అత్యున్నత పదవిలో పనిచేస్తున్న తొలి భారతతి సంతతి అమెరికన్‌గా చరిత్ర సృష్టించింది. ఆమె ఓఎస్‌టీపీ డైరెక్టర్‌గా సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్‌లకు సంబంధించిన విషయాలపై రాష్ట్రపతికి సలహా ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వైట్‌హైస్‌లో అందించే సేవలు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) నియంత్రణకు సంబంధించిన విధానాలను రూపొందించడంలో చురుకుగా పాల్గొంటారు. ఆమె అక్కడ ఏఐ అపార సామార్థ్యాన్ని గుర్తించడమే గాక దాని వల్ల ఎదురయ్యే నష్టాలను సమర్థవంతంగా నిర్వహించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెబుతుంది. ఆమె బైడెన్ పరిపాలనకు సంబంధించిన ఏఐ భద్రత, గోప్యత, వివక్షను పరిష్కరించడానికి ముఖ్యమైన చర్యలు తీసుకుంటుంది. నిజానికి ఆమె ఓవెల్ ఆఫీస్‌లో ల్యాప్‌టాప్‌ని ఉపయోగించి ప్రెసిడెంట్ జో బైడెన్‌కి చాట్‌జిపిటి గురించి వివరించడంతోనే వెట్‌హౌస్‌లో దీని ప్రాముఖ్యత ఉందని గుర్తించారు బైడెన్. ఆ తర్వాత ఆరునెల్లలోనే అధ్యక్షుడు బైడెన్ ఏఐ భద్రత గోప్యత, ఆవిష్కరణలపై దృష్టి సారించేలా కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ ఉత్తర్వు ఏఐ కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐలో అమెరికన్




నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం తోపాటు వివక్ష నుంచి రక్షిస్తుంది. ఇక ఆరతి ఈ ఏఐ అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో అమెరికా అధ్యక్షుడికి సమగ్ర వ్యూహాలు, సలహాలు అందిస్తుంది. ఆమె నేపథ్యం.. ఢిల్లీలో పుట్టిన ఆరతి.. మూడేళ ప్రాయంలో ఉండగానే ఆమె కుటుంబం అమెరికాకు వెళ్లింది. టెక్సాస్‌లోని లుబ్బాక్‌లో పెరిగారు. ఆమె ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. ఆ తర్వాత అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. దీంతో 1984లో కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ చేసిన తొలి మహిళగా ఆరతి చరిత్ర సృష్టించింది. ఆమె డాక్టరల్ అధ్యయనాల తదనంతరం వాషింగ్టన్ డీసీలో కాంగ్రెస్ ఫెలోషిప్‌ను పూర్తి చేసింది.

# ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళస్నానం చేస్తున్నారా.. అయితే మీరు డేంజర్‌లో పడ్డట్టే



తెలుగు రాష్ట్రాలలో ఎండలు మండుతున్నాయి. ఉగ్ర భానుడి దెబ్బకు జనాలు విలవిలలాడుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోలేక అల్లాడి పోతున్నారు. చల్లదనం కోసం తెగ పరుగులు పెడుతున్నారు. కొందరైతే ఇళ్లలో ఏసీ రూముల నుంచి బయటకు కూడా రావడం లేదు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలలోనూ అనేక ప్రాంతాలలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు, వడగాలులు వేస్తున్నాయి. దీంతో అనేక జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు వాతావరణ శాఖ అధికారులు. ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళ స్నానం చేస్తున్నారా? వైద్యులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇక ఇదే సమయంలో మండుతున్న ఎండలలో బయట తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లతో స్నానం చేస్తే హాయిగా ఉంటుందని భావించి, చన్నీళ్ల స్నానం చేసేవారికి ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు. ఇప్పటికే ఎండలో తిరిగి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్లు తాగకూడదు అన్న విషయాన్ని మనం తెలుసుకున్నాం. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు కడప జిల్లాలో పుట్టి అదే కడపకు ద్రోహం చేసిన జగన్, బెంగళూరు నుంచి రావాలంటే ఎలా ? ఎండలో తిరిగొచ్చి వెంటనే చల్లని నీళ్ళు తాగినా, స్నానం చేసినా మంచిది కాదు విపరీతమైన ఎండలో తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లు తాగితే రక్తనాళాలు చిట్లిపోయే ప్రమాదం ఉంటుందని, మన శరీరం పైన దుష్ప్రభావాన్ని చూపిస్తుందని, ఒక్కొక్కసారి ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం కూడా ఉందని తెలుసుకున్నాం. ఇక ప్రస్తుతం మంచి ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే స్నానం చేయడం మంచిదేనా? అన్న విషయం గురించి తెలుసుకుంటున్నాం. బయట నుండి వచ్చిన వెంటనే కాసేపు ఆగాలి ఎందుకంటే విపరీతమైన ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చన్నీళ్ల స్నానం చేయడం గాని, చన్నీళ్లతో కాళ్లు కడుక్కోవడం కానీ ఏమాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు వైద్యులు. ఎప్పుడైనా ఎండలో బయట తిరిగి వచ్చిన తర్వాత శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. మళ్లీ శరీర ఉష్ణోగ్రతను గది ఉష్ణోగ్రత లోకి తీసుకు వచ్చిన తర్వాత మాత్రమే స్నానం చేయాలి. చన్నీళ్ళతో స్నానం చేస్తే డేంజర్ బాగా మండుటెండల్లో తిరిగివచ్చి, వచ్చి రావడంతోనే చల్లటి నీళ్లతో స్నానం చేస్తే ఒక్కోసారి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మండుటెండల్లో తిరిగి వచ్చిన తర్వాత చన్నీళ్ళతో స్నానం చేయడం బ్రెయిన్ స్ట్రోక్ కు కూడా కారణం కావచ్చని చెబుతున్నారు. అంతేకాదు బయట తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్ళతో కాళ్ళు కూడా కడుక్కోకూడదు. ఈ విషయాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని తదనుగుణంగా వడదెబ్బ తగలకుండా, ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

# ఆ వ్యాధులకు దివ్యౌషధం మామిడికాయ



మామిడి పండు అంటే పండ్లలో రారాజు. దాన్ని ఇష్టపడనివారంటూ ఎవరూ ఉండరు. కేవలం వేసవికాలంలోనే లభ్యమవుతుంది. దీని రుచికి సాటివచ్చే పండే ఉండదు. పచ్చి మామిడికాయలో అనేక ఔషధ గుణాలున్నాయి. ఆరోగ్యానికి పచ్చి మామిడి ఎంతో మేలు చేస్తుంది. విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఇ, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, ఫైబర్, పొటాషియం, కాపర్, సోడియం వంటి పోషకాలుంటాయి. అనేకరకాల వ్యాధులను ఇది దూరం చేస్తుంది. పచ్చి మామిడిలో ఉండే విటమిన్ సి వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కడుపునకు కూడా చాలా మేలు చేస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపులో ఎసిడిటీ సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. కంటికి ఎంతో మేలు చేస్తుంది. ఎముకలు దృఢంగా అవుతాయి. కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. పచ్చిమామిడిని ప్రతిరోజు తీసుకుంటుంటే ఎముకలకు సంబంధించిన సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షిస్తుంది. పచ్చి మామిడి పన్నాను వినియోగిస్తే వడదెబ్బ తగలదు. దీన్ని పచ్చడిగా చేసుకొని తినొచ్చు. క్రమం తప్పకుండా తీసుకుంటే శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. డీహైడ్రేట్ అవకుండా చేస్తుంది. పచ్చి మామిడికాయ పన్నా, చట్నీ, జామ, ఊరగాయ, యాలకులపొడి, జామ, మామిడి పప్పు, కూరగాయ చేసి కూడా తినొచ్చు. అధికంగా తీసుకోవడం వల్ల అపానవాయువు లేదా కడుపు తిమ్మిరి ఏర్పడుతుంది. దీన్ని గుర్తుంచుకొని మితంగా తీసుకోవాలి.

# అవగాహనే ప్రథమ చికిత్స!



ఈ ఫొటోను చూడండి. ఇందులో ఉన్నది షుగర్ పేషెంట్లు. ఒకరితో ఒకరు షుగర్ వ్యాధి గురించి మాట్లాడుకుంటూ అవగాహన కల్పించు కుంటు న్నారు. 'చికిత్స కంటే అవగాహన ముఖ్యం' అంటారు ప్రియా దేశాయ్. బెంగళూరులో ఆమె పేదవారి కోసం ఉచిత క్లినిక్‌లు నడుపుతున్నారు. డయాబెటిస్, బి.పి ఉన్న వారికి సదస్సులు నిర్వహిస్తూ ఉచిత మందులు అందేలా చూస్తున్నారు. ప్రతి ఉదయం ఈ క్లినిక్‌ల ముందు క్యూ కట్టే పేషెంట్లను చూస్తే ప్రియా సేవ తెలుస్తుంది. బెంగళూరులోని శాంతి నగర్‌లో ఉన్న 'అనాహత్' క్లినిక్‌కు వెళితే ఒక బోర్డు మీద ఐదారు రకాల భోజనం ప్లేట్ల ఫొటోలు ఉంటాయి. వాటిలో రొట్టె, కూర, అన్నం, ఇతర కూరలు ఉంటాయి. ప్రతి ప్లేట్ కింద స్టార్లు ఇచ్చి ఉంటారు. ఐదు స్టార్లు ఇచ్చిన భోజనం ప్లేట్‌ను ఆహారంగా తీసుకోవాలని బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లకు సులభంగా అర్థమయ్యేలా చె?్తరు. మీ ప్లేట్‌లో ఏముంది అనేదే మీ ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుందని ఈ క్లినిక్‌లో వారానికి రెండుసార్లు జరిగే అవగాహన సదస్సుల్లో తెలియచేస్తారు. ఇలాంటి అవగాహన దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బీపీల తీవ్రతను తగ్గిస్తాయని అంటారు ప్రియా దేశాయ్. ఆమె ఈ క్లినిక్ నిర్వాహకురాలు. 10 వేల మందికి ఒక క్లినిక్.. బెంగళూరు జనాభా కోటీ ముప్కై లక్షలకి పైనే. కాని ఇక్కడ మొత్తం 147 ?్రథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రే ఉన్నాయి. అంటే దాదాపు 80 వేల మందికి ఒక క్లినిక్. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసినా 30 వేల మందికి ఒక క్లినిక్ ఉండాలి. ఆదర్శవంతమైన ?లనా నిర్వహణ అంటే 10 వేల మందికి ఒక క్లినిక్. ఇలాంటి స్థితిలో పేదలకు ఎలా మంచి వైద్యం అందుతుంది అని అడుగుతారు ప్రియా దేశాయ్. జర్నలిజం అభ్యసించిన ప్రియ తన తల్లి రాణీదేశాయ్ స్ఫూర్తితో వైద్య సేవారంగంలోకి వచ్చారు. అనేక స్వచ్ఛంద సంస్థల్లో పని చేసిన రాణీ దేశాయ్ తన కుమార్తెతో కలిసి 'అనాహత్ క్లినిక్'కు అంకురార్పణ చేశారు. బెంగళూరులో ఉన్న పేదలకు వైద్యం అందించాలనేది అనాహత్ సంకల్పం. నేరుగా క్లినిక్‌కు వచ్చేవారికి వైద్యం అందిస్తూనే హెల్త్ క్యాంప్స్ ద్వారా స్లమ్స్‌లో వైద్య చికిత్స అందించడం అనాహత్ లక్ష్యం. ఇప్పటికి 3 లక్షల మందికి హెల్త్ క్యాంప్స్ ద్వారా వైద్యం అందించారు ప్రియ తన తల్లి రాణీదేశాయ్ చేయూతతో. బీపీ, షుగర్ బాధితులు.. 'నగరాల్లో పని చేసే దిగువ ఆదాయ వర్గాల వారు సమయానికి భోజనం చేయరు. ఆహార అలవాట్లు, నిద్రలో క్రమశిక్షణ ఉండదు. శరీరాన్ని పట్టించుకోరు. దానివల్ల బీపీ బారిన పడుతున్నారు. షుగర్ వచ్చిన వారికి షుగర్ వచ్చిన సంగతి కూడా తెలియడం లేదు. మా క్లినిక్‌కు రోజుకు వంద మంది వస్తారు. ఎక్కువ మందికి ఇవే సమస్యలు. మా కౌన్సిలింగ్స్ వల్ల ఎక్కడ ఏ పనిలో ఉన్నా రాత్రి ఎనిమిదికి భోజనం చేయడం నేర్చుకున్నారు చాలామంది' అంటారు ప్రియా దేశాయ్. మిత్రుల దాతల సహాయంతో ఈ క్లినిక్‌ను నడుపుతున్న ప్రియ తగిన సహాయం దొరికితే సేవను విస్తరించవచ్చు అని తపన పడుతుంటారు. 70 రకాల పరీక్షలు.. అనాహత్ క్లినిక్‌లో 70 రకాల టెస్ట్‌లు ఉచితంగా చేస్తారు. 100 రకాల మందులు ఉచితంగా ఇస్తారు. వైద్యుల పరీక్ష ఉంటుంది. వీరే కాకుండా ఫిజియోథెరపిస్ట్‌లూ సేవలు అందిస్తారు. 'ఆనంద' అనే కార్యక్రమం ద్వారా సైకియాట్రీ కౌన్సెలింగ్ కూడా ఉంటుంది. 'అన్నింటికంటే ముఖ్యం మేము పేషెంట్స్‌ను ఒక కమ్యూనిటీగా మారుస్తాం. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని ఒక గ్రూప్‌గా చేసి వారే ఒకరితో మరొకరు మాట్లాడుకుని తామంతా ఈ వ్యాధులను ఎదిరించవచ్చు అనే ధైర్యం పొందేలా చేస్తాం' అన్నారు ప్రియ. చికిత్స అందించడం ఎంత ముఖ్యమో వ్యాధి పట్ల అవగాహన, నివారణ అంతే ముఖ్యమని భావిస్తారు ఈ క్లినిక్‌లో. అందుకే బెంగళూరు పేదలు అనాహత్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రియను, ఆమె తల్లి రాణి దేశాయ్‌ను అభిమానిస్తున్నారు. 'స్లమ్స్‌లో ఉన్నవారు క్లినిక్స్‌కు రారు. స్లమ్స్‌లో హెల్త్ క్యాంప్స్ విస్తృతంగా... క్రమబద్ధంగా జరగాలి. అప్పుడే దీర్ఘకాలిక వ్యాధులు బయటపడి చికిత్స మొదలవుతుంది. లేకుంటే అనవసర మరణాలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకే అందరూ ఈ విషయమై ముందుకు రావాలి' అని కోరుతున్నారు ప్రియ.

# యువత సేవాలాల్ మహారాజ్ బాటలో నడవాలి

- సేవాలాల్ జయంతి అధికారికంగా నిర్వహించాలి
- ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతి
- ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి
- గురవాయిగూడెం సర్పంచ్ బానోత్ బిక్షం నాయక్
- కూసుమంచి మండలంలో బైక్, డీజే తో గిరిజనులు
- సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి తండాలో నిర్వహించాలి
- సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం ప్రతి జిల్లాకు 10 కోట్లు కేటాయించాలి
- కూసుమంచి మాజీ జడ్పీటీసి రామచంద్ర నాయక్





నేడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి తండాలో
ఘనంగా నిర్వహించాలని మాజీ జడ్పీటీసీ రామచంద్రన్నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ..ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం ప్రతి జిల్లాకు 10 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.బంజారాలకు దిశా నిర్దేశం చేస్తూ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ఎన్నో అవాంతరాలు ఎదురైనా వాటిని ఎదిరించి బోధనలుచేస్తూ బంజారా సమాజాన్ని చైతన్యవంతం చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా, పోరాట యోధుడు శ్రీ సేవాలాల్ మహారాజ్..బంజారాలు సంచార జీవనం వదిలి తండాలను నిర్మించుకొని స్థిర నివాసాలుగా మార్చుకోవాలన్నారు.బంజారాలకున్న అపారమైన పశుసంపదతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.నాడుసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సంత్ సేవాలాల్ మహారాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారు.ఆయన జయంతిని పండుగలా జరుపుకొంటారు. గిరిజనులకు దశదిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో శ్రీ సంత్‌సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారు. సర్పంచ్ బానోతు బిక్షం నాయక్ మాట్లాడుతూ..1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారు. జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్నమయ్యారు. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి. బంజారాలు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తుండేవారు అని అన్నారు. ఆ క్రమంలో బ్రిటిష్,ముస్లిం పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైంది.ఈ క్రమంలోనే బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది. సేవాలాల్ మహారాజ్, దండి మేరామయాడీలను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ లంబాడీలు ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను కూడా జరుపుకొంటారు. అనంతపురం జిల్లా గుత్తిలోని గొల్లలదొడ్డి ప్రాంతంలో కుల దైవమైన సేవాలాల్ మహారాజ్ గఢ్ ఉంది.సేవాలాల్ శివ పూజారుడు ఆయన తండ్రి, తాతలు తెగ పెద్దలు తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు తీజ్ ఉత్సవాల్లో పాల్గొని తమకు వివాహం కావాలని పూజలు చేస్తారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి ఉన్నాయి. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్‌లోని దాదాపు 11 కోట్ల బంజారా లకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారు.బంజారాలు రాజపుత్రుల్లాంటి వారని చరిత్ర కారుడు కల్నల్ టాడ్ పేర్కొన్నారంటే...వారెంత దృఢకాయులో అర్థం అవుతుంది. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచ వ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్యసాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతోంది. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టే వారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న లంబాడాలను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది.



# కంగ్టిలో ఘనంగా సేవలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

### పాల్గొన్న వివిధ గ్రామాల బంజారాలు



: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో ఆదివారం నాడు సుభాష్ చంద్రభోస్ కూడలి వద్ద సేవాలాల్ మహారాజ్ 287వ జన్మదిన వేడుకలో బంజా రా నృత్యం ప్రదర్శన చేసిన సహోదరి,సహోదరులు, బైక్ ర్యాలీ చెప ్పటం జరిగింది శనివారం
నాడు రాత్రి,మందిరం వద్ద, జాగరణ, భజన కార్యక్రమం చేసి ఆదివారం నాడు తమ తాండ భవాని,శ్రీ సేవాలాల్ మందిరం వద్ద భోగ్ బండర్ చేసి అన్న ప్రసాదం పంచి పెట్టారు.తదనంతరం కంగ్టి మండలం కు వచ్చి సుభాష్‌చంద్ర భోస్,కూడలి నుండి,అంబేద్కర్ గుండా బసవేశ్వర్ చౌక్, వర కు వెళ్లి భవాని మందిరం కు చేరుకున్నారు.బంజారాలు అందరు కలిసి మందిరంలో నైవేద్యం ను పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో రాజా రాంతాండ,ముకుంద నాయక్ తాండ, జీర్గి తాండ,దెగుల్ వాడి చందర్ తాండ, సాదు తాండ, చింతామణి తాండ, పార్థు తాండ,హాబ తాండ,టోపా తాండ,చుట్టూ గ్రామల సర్పంచ్,నాయకులు,కారోబారి, పూజారులు,శ్రీ సేవాలాల్ యూత్, అందరూ వారి సంప్రదాయ నృత్యం చేశారు వారితో పాటు స్థానిక ఎస్ఐ దుర్గా రెడ్డి కూడా కలిసి నృత్యం చేసారు.ఈ జయంతి ఎంతో ఉత్సాహంగా జరుపుకొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంతు శ్రీశ్రీశ్రీ సేవలాల్ మహారాజ్

### ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్:** గిరిజనుల ఆరాధ్య దైవం సంతు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు.ఆదివారం ఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి స్వగృహంలో మున్సిపాలిటీలోని సేవలాల్ చౌక్ దగ్గర నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి, ఉమ్మడి మాజీ ప్రణాళిక సభ్యులు నగేష్ కుమార్ శెట్కర్ భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచి దైవ భక్తుడని, ఆయన చూపిన మార్గంలోని గిరిజనులు నడుచుకోవాలని తెలిపారన్నారు. దేశంలోని గిరిజనుల అందరికీ ఏక తాటి పైకి తేవడానికి అనేక ప్రయత్నాలు చేశారన్నారు. అలాగే గిరిజనులందరూ శాకాహారాన్ని మాత్రమే స్వీకరించాలని ఒక ఉద్యమాన్ని కూడా తీసుకువచ్చిన మహనీయుడు అని అన్నారు. మాంసాహారం తో పాటు మందు, మత్తు పదార్థాలు తీసుకోరాదని గిరిజన ప్రజల కు హితోపదేశం ఇచ్చారన్నారు. ఆయన సమ సమాజం నిర్మాణం కోసం పాటుపడి సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేశారన్నారు. బంజారా లందరూ భక్తిశ్రద్ధలతో సాతీ భవానీ లను పూజించడం మొదలుపెట్టారన్నారు. అలాగే ప్రస్తుతం గిరిజనుల సమాజంలో నెలకొన్న దుస్థితిని పారదోలాడడానికి ఒక మహోన్నతమైన వ్యక్తి కావాలనే ఆకాంక్ష వారిలో ఉండేదన్నారు. గిరిజనుల భవిష్యత్తు బాగుండాలని దృఢ సంకల్పంతో సాతీ భవాని మాత నుంచి వరాల పొందే ప్రయత్నం చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్

# 287వ జయంతి ఉత్సవాలు

### పిచేర్యాగడి (ఏ) పాత తాండలో ఘనంగా జయంతి వేడుకలు



**జహీరాబాద్,:** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం లోని పిచేర్యాగడి (ఏ) పాత తాండ గ్రామ పంచాయతీ ఆవరణలో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా తండాలోని సేవాలాల్ ఆలయాన్ని పూలతో ముస్తాబు చేసి,భక్తులు ప్రత్యేక పూజలు మరియు భోగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో తాండ వాసులు తదితర ప్రాంతాల నుండి గిరిజన వాసులు,సేవాలాల్ భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**పాల్గొన్న ముఖ్య నేతలు,కమిటీ సభ్యులు**

ఈ కార్యక్రమంలో కోహిర్ మండలకాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,స్థానిక సర్పంచ్ రామావత్ భీమి బాయి,భవాని మాత సేవాలాల్ ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రాథోడ్, మరియు విట్టల్ మహారాజ్, నూతన వార్డు సభ్యులు రవీన సంజు రాథోడ్,రామావత్ హస్లీ బాయి,అనూష బాయి రవి చౌహన్,తదితరులు పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ రామావత్ భీమి బాయి వినోద్ కుమార్, మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం గిరిజన జాతికి ఆదర్శమని కొనియాడారు.కావున బంజారాలు సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# గుడి నిర్మాణానికి విరాళం అందించిన చంద్రకాంత్ రెడ్డి

### రేణుక ఎల్లమ్మ తల్లీ గుడి నిర్మాణం కోసం 40వేల రూపాలు విరాళం



**చౌడాపూర్:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లిగ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ గుడి నిర్మాణం కోసం 40000/వేయిల రూపాయలను చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పుర్సంపల్లి చంద్రకాంత్ రెడ్డి గర్భ గుడి ద్వారం కోసం విరాళం అందించారు.ఈ సందర్భంగా వారిని శ్రీ రేణుక ఎల్ల మ్మ తల్లి గుడి నిర్మాణం దగ్గర ద్వారకానికి గ్రామస్తుల ఆధ్వర్యంలో చంద్రకాంత్ రెడ్డి ప్రత్యేకంగా ద్వారకానికి తొలి పూజ నిర్వ హించారు. వారికి గ్రామస్తులు శాలువాతో సన్మానించారు.వారికి శ్రీ రేణుక ఎల్ల మ్మ తల్లి దీవెనలతో ఆయురు ఆరోగ్యాలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ..ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ రెడ్డి,వార్డ్ మెంబర్ జోగు వెంకటమ్మ శ్రీనయ్య,వార్డ్ మెంబర్ పెంటల చెన్నయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు విష్ణు,జోగు రాములు, పెంటల చంద్రయ్య, పెంటయ్య,ఎడ్ల రమేష్, పెంటల నర్సింలు,తుమ్మ కేశవులు, పెంటల చంద్రయ్య,పెంటల గోపాల్,జోగు సతీష్,మేస్త్రి పెంటల శేఖర్,విజయ్,జోగు యాదయ్య,పెంటల శీను, పెంటల నవీన్,పెంటల రమేష్,కేశవులు,కుమార్ పెంటల చెన్నయ్య మరియు గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేళ శివాలయాలు


# భక్తులతో కిటకిట

**నారాయణఖేడ్** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శివాలయాలు భక్త జనసంద్రంగా మారాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పంచగామ, తుర్కపల్లి గ్రామాలతో పాటు శంకరంపేట మండలంలోని కొప్పల్ ప్రాంత శివాలయాల్లో భక్తులు ఉపవాస దీక్షలు ఆచరించి రాత్రి జాగరణలు, భజనలు నిర్వహించారు. శివలింగానికి పాలు, నీరు, పుష్పాలతో అభిషేకాలు చేసి స్వామి వారి ఆశీస్సులు పొందారు. శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భారీగా పాల్గొన్నారు. పంచగామ శివాలయం మరియు దుర్గాభవాని ఆలయంలో దంపతులు కుంకుమార్చనలు నిర్వహించారు. ఇక 41 రోజులపాటు భక్తిశ్రద్ధలతో శివమాల ధరించిన శివస్వాములు మహాశివరాత్రి రోజున మాల విరమణ చేశారు. పర్వదినం సందర్భంగా ఆలయాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.



నినాదం
నిఖార్సైన జర్నలిజం

# శివన్నామస్మరణతో మార్మోగిన శివాలయాలు



గాజువాక,

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో గల పలు శివాలయాలతో పాటు ఇతర దేవాలయాలు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం శివన్నామస్మరణతో మార్మోగాయి. తెల్లవారిజామున నుండే భక్తులు ఆయా ఆలయాల వద్ద బారుల తీరారు.

40వ వార్డు పరిధి షిపియార్డ్ కాలనీలో గల అతి పురాతనమైన ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ మెంబర్ పూండి మల్లేశ్వరరావు పాల్గొని మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదే కాలనీలో గల షిర్డీ సాయిబాబా ఆలయంలో కూడా మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కిటకిటలాడిన శివాలయాలు



నాతవరం, విలేకరి

మహాశివరాత్రి సందర్భంగా నాతవరం మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చమ్మచింత ఉత్తరవాహిని వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయంకు చేరుకుని ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఈ సందర్భంగా ఎస్సై వై. తారకేశ్వరరావు ఉత్తరవాహిని ప్రాంతాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లు తనిఖీ చేసి, భక్తులకు సూచనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు

# గెడ్డల్లో పూడికలు తొలగింపు



గాజువాక, విలేకరి

జీవీఎంసీ 58వ వార్డు పిలకవానిపాలెం, శ్రీరామనగర్ల ప్రధాన గెడ్డలో పూడికలు కూరుకు పోవడంతో శనివారం వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ డి రవికుమార్ తన సిబ్బందితో ఆ పూడికలను తొలగించారు. ఈ సందర్భంగా ఇనిస్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఈ గెడ్డల్లో మిషన్లు కూడా దిగేందుకు వీలు లేకపోవడంతో తన సిబ్బందితో సుమారు కిలోమీటర్ పొడవున కూరుకుపోయి ఉన్న పూడికలను తొలగించడం జరిగిందన్నారు.

వ్యర్థాలను తొలగించేందుకు జీవీఎంసీ అనేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ గెడ్డల్లో వ్యర్థాలను వేయడం ఎంతవరకూ సమంజసమో అని స్థానిక ప్రజలు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రతీరోజు వ్యర్థాల సేకరణకు క్లాప్ వాహనాలు తమ ఇంటి దగ్గరకు వస్తున్నప్పుడు వాటికి ఇవ్వకుండా గెడ్డల్లో వేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజలు అవగాహన ఏర్పరచుకొని వ్యర్థాలను తడి - పొడి చెత్తతో పాటు ప్రమాదకరమైన చెత్తగా వేరుచేసి తమ గృహాల వద్దకు వస్తున్న పారిశుద్య వాహనాలకు అందంజేసి స్వచ్ఛ విశాఖకు సంహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పోతాబత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి ప్రేమసదన్ మందిరంలో మహాశివరాత్రి వైభవం

## సహస్ర లింగార్చన .. ఏకాదశ రుద్రాభిషేకంతో భక్తి ప్రవాహం

విశాఖపట్నం, విలేకరి :

శ్రీ సత్య సాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో, శ్రీ సత్య సాయి సిటీ సేవా సమితి, ఎం వి పి కాలనీ నిర్వహణలో, విశాఖపట్నంలోని శ్రీ సత్యసాయి ప్రేమసదన్ మందిరం ప్రాంగణం మహాశివరాత్రి పర్వదినాన భక్తి తరంగాలతో మార్మోగింది. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో నిర్వహించిన ఈ మహోత్సవం, భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింతగా పెంచింది. ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం తో కార్యక్రమం ప్రారంభమై, అనంతరం మహన్యాసం ఘనంగా నిర్వహించబడింది. మహన్యాసం జరుగుతున్న వేళ భక్తులకు పార్థివ లింగాల తయారీ చేసే అరుదైన అవకాశం లభించింది. సహస్ర లింగార్చన సహిత ఏకాదశ రుద్రాభిషేకం భక్తి పరవశంతో సాగింది. "ఓం నమః శివాయ" నినాదాలతో, రుద్రమ్ ఘోషలతో మందిరం ఆధ్యాత్మిక వైభవంతో నిండిపోయింది. బిల్వార్చన, కుంకుమార్చన, రుద్ర హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. సాయంత్రం పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం విశేషంగా జరిగింది. అనంతరం పల్లకి సేవ, సహస్ర దీపాలంకరణ భక్తులకు దివ్యానుభూతిని ప్రసాదించాయి. సాయంత్రం 6 గంటల నుండి అఖండ నామసంకీర్తనం ప్రారంభమై, అర్ధరాత్రి సుమారు 12 గంటలకు సయీశ్వర లింగానికి మహాభిషేకంతో ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నింటి ఆర్.ఎస్.ఎన్. నాయుడు, సిటీ సేవా సమితి కన్వీనర్ బి. సాయి కుమార్, విశాఖ జిల్లా వేదం గ్రూప్ సభ్యులు, సిటీ సమితి గాయనీ గాయకులు, పదాధికారులు మరియు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక మహోత్సవం భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచింది.





# చంద్రమౌళీశ్వరునికి విశేష అభిషేకాలు..

అస్సాం గార్డెన్స్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయఈవో డి సురేష్ బాబా సారథ్యంలో ఆలయ అర్చకులు జి భార్గవ శర్మ నేతృత్వంలో శైవ ఆగమ సాంప్రదాయంలో ఉమా చంద్రమౌళీశ్వర స్వామివారికి అభిషేకములు , మహన్యాస పూర్వక రుద్రాభిషేకము , ప్రత్యేక పూజలు, అర్చనలు ఉమాదేవి అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించి ధూప దీప నైవేద్య మంత్రపుష్పములు సమర్పించారు . ఆలయ సన్నిధిలో పూజాది కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులు పంచాక్షరి మంత్రాన్ని పఠిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు . వేడుకగా నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ఈవో డి సురేష్ బాబా , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ సిబ్బంది స్థానికులు పరిసర ప్రాంత వాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు



# గురువును ఆశ్రయిస్తేనే జ్ఞానం..



విశాఖపట్నం, విలేకరి :

ఆర్టీసీ కాంప్లెక్స్ దరి శ్రీ సత్యానంద విశ్వవిహార్ లో మహాశివరాత్రి వేడుకలు మరియు శ్రీ సత్యానంద మహర్షుల వారి జయంతి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ " గురు వందనం " అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మంచి భావనతో ఎవరైతే గురువును ఆశ్రయిస్తారో వారికి జ్ఞానం తోపాటు పరిపూర్ణమైన భక్తి ఆధ్యాత్మిక చింతన కలుగుతుందన్నారు . మనలో దాగివున్న అజ్ఞానమును తొలగించి అజ్ఞానమును తొలగించి జ్ఞానమును ప్రసాదించగలిగే శక్తి ఒక గురువుకి మాత్రమే కలిగి ఉందని పేర్కొన్నారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ సత్యానంద విశ్వవిహార్ ప్రతినిధులు మాతాజీ సునంద , బ్రహ్మచారి శ్రీనివాస్ , అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు . విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదము అందజేశారు .

# ఏపీయూడబ్ల్యూజే సభ్యుడు నానిబాబును పరామర్శ

రోడ్డు ప్రమాదంలో గాయపడి నర్సీపట్నం మారుతి కృష్ణ హాస్పిటల్‌లో ఆపరేషన్ జరిగిన చింతపల్లి పాత్రికేయ మిత్రుడు, ఏపీయూడబ్ల్యూజే సభ్యుడు నానిబాబును ఆదివారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి స్వామి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషోర్ పరామర్శించడం జరిగింది.

అలాగే చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సతీష్, చింతపల్లి ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సెక్రటరీ రాజు, ఉపాధ్యక్షుడు గాంధీ, మరికొంతమంది చింతపల్లి విలేకరులతో కలిసి వారు సమకూర్చిన నగదును అందజేయడం జరిగింది. అనంతరం డాక్టర్ మారుతి కృష్ణను నాని బాబు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది.



నినాదం
నిఖార్సైన జర్నలిజం

# ఇషాన్ కిషన్.. పాక్‌కు మరోసారి పీడకలగా మారతాడా..?

కొలంబో : టీ20 ప్రపంచకప్‌లో అన్ని మ్యాచ్‌లు ఒకెత్తయితే.. చిరకాల ప్రత్యర్థుల మధ్య పోరు మరో ఎత్తు. ఈ హైఓల్టేజ్ మ్యాచ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కొలంబోలో జరిగే ఈ పోరులో భారత్ తరఫున ఎవరు కీలకం కానున్నారనే దానిపై చర్చ జరుగుతోంది. గతంలో పాక్‌పై విరుచుకుపడిన టీమ్‌ఇండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ మరోసారి వారికి చుక్కలు చూపిస్తాడా..?
టాప్ ఆర్డర్‌లో ఇషాన్ ఇన్నింగ్స్ కీలకం కానుంది. స్పిన్‌ను ఎదుర్కోవడంలో మెరుగైన నైపుణ్యాలు ప్రదర్శించే అతడు.. పాక్‌పై దూకుడుగా ఆడే అవకాశం ఉంది. మరోవైపు ఇటీవల ప్రదర్శన.. ఈ మ్యాచ్‌లో అతడిని ఎక్స్-ఫ్యాక్టర్‌గాగా నిలుపుతోంది. ఇక పాక్‌పై ఇషాన్‌కు మంచి రికార్డు ఉండటం కూడా కలిసొచ్చే విషయం.



### అప్పుడు పాక్ బౌలర్లపై విరుచుకుపడి..

2023 ఆసియా కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో పల్లెకెలె వేదికగా జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో ఇషాన్ అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే.. ఎప్పటిలాగే ఈ మ్యాచ్ భారత్ వైపు ఏకపక్షంగా సాగలేదు. పాక్ బౌలర్లు విజృంభించడంతో ఓ దశలో టీమ్‌ఇండియా 15 ఓవర్లలో 66 పరుగులకు నాలుగు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలో 5వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ ధాటిగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ.. 81 బంతుల్లో 82 పరుగులు చేశాడు. హార్దిక్‌తో కలిసి 138 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించాడు. దీంతో స్వల్ప స్కోరుకే పరిమితమవుతుందనుకున్న టీమ్‌ఇండియా గౌరవప్రదమైన 266 పరుగులు చేయగలిగింది. ఆ తర్వాత వర్షం కారణంగా ఈ మ్యాచ్ రద్దు అయినప్పటికీ.. ఇషాన్ వీరోచిత ప్రదర్శన మాత్రం.. పాక్‌కు పీడకలగానే మిగిలిపోయింది. మరోసారి అలాంటి ప్రదర్శనతో ఆ జట్టుపై ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

### అదే దూకుడు ప్రదర్శిస్తే..

ఇక ఇషాన్ కిషన్ ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో 231 స్ట్రైక్ రేట్‌తో 215 పరుగులు చేశాడు. ఇందులో 42 బంతుల్లో బాదిన శతకం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇక ప్రస్తుత టీ20 ప్రపంచకప్‌లో నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో 24 బంతుల్లో 61 పరుగులు రాబట్టాడు. పాక్‌పై అదే దూకుడును ప్రదర్శిస్తే.. టీమ్‌ఇండియాకు తిరుగుండదు.

## టీ20 ప్రపంచకప్:
# నేపాల్ ఇంటికి.. వెస్టిండీస్ సూపర్ 8కు..




ముంబయి: టీ20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ జట్టు హ్యాట్రిక్ విజయాలతో సూపర్ 8కు దూసుకెళ్లింది. గ్రూప్-సిలో భాగంగా నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్.. 20 ఓవర్లలో 133/8 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన విండీస్ జట్టు.. 15.2 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి విజయం సాధించింది. కెప్టెన్ షై హోప్ (61ని: 44 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు), హెట్‌మయర్ (46ని: 32 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) దంచికొట్టారు. బ్రాండన్ కింగ్ (22) పరుగులు చేశాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమితో నేపాల్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# కొలంబోలో ఒక్క మ్యాచ్.. ఐదు ఆసక్తికర పోరాటాలు..!





కొలంబో : మరికొన్ని గంటల్లో ప్రపంచకప్ టోర్నీలో భారత్-పాక్ కొలంబో వేదికగా తలపడనున్నాయి. ఈ టోర్నీ మొత్తంలోనే ఇది హైవోల్టేజ్ గేమ్. దీంతో ఫ్యాన్స్ ప్రతి చిన్న విషయాన్ని వదలకుండా పట్టిపట్టి గమనిస్తున్నారు. ఇరు జట్ల ఆటగాళ్లలో కూడా లెక్కలు సరిచేసుకోవాల్సిన బాకీలు ఉండటంతో తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. కొలంబోలో ముందు నుంచే పాక్ జట్టు ఉండటంతో మైదానానికి ఇప్పటికే అలవాటుపడింది. ఇక టీమ్ ఇండియాకు మాత్రం అక్కడ ప్రాక్టీస్‌కు ఒక్కరోజే లభించినా.. ఆటగాళ్లు మైదానంలో చమటోడ్చారు. ఈ మ్యాచ్ ఫలితాన్ని నిర్ణయించే ఐదు పోరాటాలపై ఇప్పటికే ఫ్యాన్స్ ఉత్కంఠగా ఉన్నారు.

### హార్దిక్ ఏం ఉస్మాన్ తారిఖ్..!

ఈ మ్యాచ్‌లో ఉస్మాన్ తారిఖ్‌ను ఎదుర్కోవడంలో హార్దిక్ పాండ్యానే కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఎందుకంటే 7-16 ఓవర్లలోనే అతడు బౌలింగ్‌కు వచ్చే అవకాశాలు ఎక్కువ. క్రీజ్‌పై తారిఖ్ తీసుకొనే పాజ్.. బ్యాటర్ టైమింగ్‌ను దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో బ్యాక్ లిఫ్ట్, బ్యాలెన్స్ ఆధారంగా బ్యాట్‌ను వేగంగా కదిపే పాండ్యా కీలకమవుతాడు. బంతి రిలీజ్ అయిన తర్వాతే కదలడం పాండ్యా స్పెషాలిటీ. అది తారిఖ్‌పై అద్భుతంగా పనిచేస్తుంది.

### బాబర్ ఏం కుల్దీప్..!

పొట్టి ఫార్మాట్‌లో కుల్దీప్ బౌలింగ్‌ను ఇప్పటి వరకు బాబర్ ఎదుర్కోలేదు. కానీ, వన్డేల్లో మాత్రం మూడు మ్యాచ్‌ల్లో రెండు సార్లు అతడికే వికెట్ సమర్పించుకొన్నాడు. వన్డేల్లో 52 బాల్స్ ఎదుర్కొన్న బాబర్ కేవలం 28 పరుగులు మాత్రమే చేశాడు.

ఇక ఆసియాకప్ టీ20ల్లో కూడా కుల్దీప్ పాక్ వెన్నువిరిచాడు. మొత్తం మూడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. ఫైనల్స్‌లో విశ్వరూపం చూపించి.. నాలుగు వికెట్లు సాధించడం గమనార్హం. ఆ టోర్నీలో బాబర్ ఆడలేదు. ఈ సారి తుదిజట్టులో కుల్దీప్‌ను తీసుకొనే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎందుకంటే కొలంబో పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది.

### బుమ్రా ఏం షహిద్‌జాద ఫర్హాన్..!

గతంలో దాయాదుల మధ్య జరిగిన పోరులో ఫర్హాన్.. బుమ్రాను ఎదుర్కొన్నప్పుడు రెండు సిక్స్‌లు కొట్టాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా బౌలింగ్‌లో సిక్స్‌లు కొట్టిన అతికొద్ది బ్యాటర్లలో ఒకడిగా నిలిచాడు. ఆ తర్వాత ఓ డాక్యుమెంటరీలో ఫర్హాన్ ఆ షాట్ల గురించి అభివర్ణించాడు. మూడు మ్యాచ్‌ల్లో బుమ్రా వేసిన 34 బంతులను ఎదుర్కొన్న అతడు 54 పరుగులు రాబట్టడం గమనార్హం. ఇక నమీబియాపై పవర్‌ప్లేలో బుమ్రా బౌలింగ్ చేయలేదు. ఈ సారి పాక్‌పై తన ఏస్ బౌలర్‌ను భారత్ ఎలా వాడుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది.


### ఇషాన్ ఏం అఫ్రిది..

వీడియో గేమ్ ఇన్నింగ్స్‌లు ఆడుతున్న ఇషాన్ కిషన్.. పాక్ పేస్ తురుపుముక్క షహీన్ షా అఫ్రిదీని ఎలా ఎదుర్కొంటాడన్నది ఆసక్తికరంగా మారింది. ఈ పేసర్ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లకు దూరంగా బంతులు వెళ్లేలా యాంగిల్ సృష్టించగలడు. అంతేకాదు.. ఇషాన్‌పై తన షార్ట్ డెలివరీ అస్త్రాన్ని ప్రయోగిస్తాడేమో వేచి చూడాలి.

### దూబే ఏం అబ్రార్..

స్పిన్ ఎదుర్కోవడంలో శివమ్ దూబే నిపుణుడు. మణికట్టు స్పిన్ కూడా బాగానే ఆడతాడు. 2025 సీజన్‌లో సుడులు తిరిగే బంతులను ఎదుర్కొని 193 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధించాడంటే అర్థం చేసుకోవచ్చు. న్యూజిలాండ్ సిరీస్‌లో సోధీని ఎదుర్కొన్ని పరుగుల చేశాడు. పాక్ స్పిన్నర్లు అబ్రార్, షాదాబ్ ఖాన్‌లకు ఇతడు పరీక్షపెట్టే అవకాశం ఉంది.

## దాయాదుల మధ్య పోరు..
# కీలకం కానున్న పిచ్!



కొలంబో : కొలంబోలో భారత్-పాక్ మ్యాచ్ ఫలితాన్ని పిచ్ శాసించనుంది. ఈ నేపథ్యంలో మైదానంలోని పరిస్థితులు కీలకం కానున్నాయి. ఇరు జట్ల కోచ్‌లు పిచ్‌ను జాగ్రత్తగా అర్థం చేసుకుని వ్యూహ రచన చేస్తున్నారు. ఇక్కడ స్పిన్నర్లదే పేచేయి అని చెప్పొచ్చు.

ఈ ప్రపంచకప్‌లో మూడు మ్యాచ్‌లను ఇప్పటి వరకు ఇక్కడ ఆడారు. వీటిల్లో మొత్తం 20 వికెట్లు స్పిన్నర్లకు లభించగా.. 21 వికెట్లు సీమర్లకు దక్కాయి. కాకపోతే మూడు గేమ్స్‌లో రన్‌రేట్‌కు కళ్లెం వేసింది మాత్రం స్పిన్నర్లే. సీమర్లు వైవిధ్యమైన బంతులు వేస్తే మాత్రం ప్రభావం చూపించవచ్చు. ముఖ్యంగా ఇక్కడ సీమర్ల స్లోడెలివరీలు కూడా ఫలితాన్ని ఇవ్వొచ్చు.

గత మూడేళ్లలో ఆర్ ప్రేమదాస మైదానం స్పిన్నర్లకే ఎక్కువగా సహకరించింది. గత ఐదు టీ20ల్లో 6.25 రన్‌రేట్‌తో పరుగులు ఇవ్వడం గమనార్హం. పొట్టి ఫార్మాట్‌లో ఈ రన్‌రేట్ అంటే పొదుపుగా బౌలింగ్ చేసినట్లే. ఇన స్పిన్నర్ల యావరేజ్ కూడా ఇక్కడ సుమారు 16గా ఉంది.

### కొత్త పిచ్‌పై భారత్-పాక్ మ్యాచ్..?

ఆసీస్‌పై జింబాబ్వే విజయం సాధించిన పిచ్‌పైనే ఈ మ్యాచ్ జరిగే అవకాశం ఉంది. ఒక మ్యాచ్ ఆడిన దానిపైనే భారత్-పాక్ తలపడితే మాత్రం పిచ్ బాగా నెమ్మదించే అవకాశాలున్నాయి.

ఇక కొలంబోలో ఇప్పటి వరకు ఆడిన మ్యాచ్‌ల్లో డ్యూ పెద్దగా ప్రభావం చూపించలేదు. ఆదివారం మ్యాచ్ వేళకు ఆకాశం మేఘావృతం అయి ఉండే అవకాశం ఉంది. దీంతో డ్యూ వచ్చే అవకాశం లేదు.

భారత్, పాక్ తుదిజట్ల ఎంపికపై వాతావరణ ప్రభావం ఉండొచ్చు. ఎక్కువమంది స్పిన్నర్లతో బరిలోకి దిగాలా.. లేక పేసర్లకు అవకాశం ఇవ్వాలానేది అదే నిర్ణయిస్తుంది.

లవ్లీ చిత్రం





# మరోసారి జంటగా.. సంతోశ్ శోభన్, మానస వారణాసి

ప్రస్తుతం 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో థియేటర్లలో జంటగా సందడి చేస్తున్నారు సంతోశ్ శోభన్, మానస వారణాసి. అశ్విన్ చంద్రశేఖర్ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేమికుల రోజు సందర్భంగా విడుదలై.. ఆదరణ దక్కించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సంతోశ్ – మానసలతో మరో ప్రేమ కథా చిత్రానికి శ్రీకారం చుట్టనున్నట్లు నిర్మాత ధీరజ్ మొగిలినేని ప్రకటించారు. యూవీ క్రియేషన్స్ సంస్థతో కలిసి నిర్మించనున్న ఆ సినిమా వచ్చే ఏడాది ప్రేమికుల రోజున విడుదల కానుంది. ఈ విషయాన్ని ధీరజ్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన 'కపుల్ ఫ్రెండ్లీ' సక్సెస్‌మీట్‌లో తెలియజేశారు. ఈ సందర్భంగా హీరో సంతోశ్ శోభన్ మాట్లాడుతూ.. "ఈ చిత్ర విజయం నాపై ఓ బాధ్యతను పెంచింది. దాన్ని గుర్తు పెట్టుకుంటూ అందరికీ నచ్చే మంచి సినిమాలు చేయాలనుకుంటున్నా" అన్నారు. ఈ కార్యక్రమంలో మానస, అశ్విన్, అజయ్ కుమార్ రాజు పాల్గొన్నారు.

## ప్రియాంక చోప్రా 4 సినిమాల

# బడ్జెట్ 5000 కోట్లు

అగ్ర కథానాయిక ప్రియాంక చోప్రా నటించిన రెండు ప్రాజెక్టుల బడ్జెట్ 4200 కోట్లు. నాలుగు సినిమాల బడ్జెట్ 5000 కోట్లు.. ఈ లెక్కలు చూస్తుంటే మతి చెడిపోతోంది కదూ? కానీ ఇది నిజం. ఇంత భారీ బడ్జెట్లతో నిర్మిస్తున్న ప్రాజెక్టుల్లో భాగం అవుతున్న ఏకైక నటి పీసీ. మహేష్–రాజమౌళితో కలిసి చేస్తున్న వారణాసి 150 మిలియన్ డాలర్ల బడ్జెట్ తో రూపొందుతోంది.. అంటే సుమారు 1400 కోట్లకు ఇది సమానం. ఇప్పటికే స్ట్రీమింగ్ లో ఉన్న వెబ్ సిరీస్ –సిటాడెల్–కి 300 మిలియన్ డాలర్లు ఖర్చు చేసారు. అంటే సుమారు రూ.2800కోట్ల బడ్జెట్ వెచ్చించారు. తదుపరి సిటాడెల్ సీజన్ 2 విడుదల కావాల్సి ఉంది. సిటాడెల్ సీజన్ 1 లో ప్రియాంక చోప్రా యాక్షన్ ప్యాక్డ్ రోల్ అందరి దృష్టిని ఆకర్షించింది. పీసీ నటించిన వాటిలో, కేవలం రెండు ప్రాజెక్టుల కోసం ఖర్చయిన బడ్జెట్ 4200 కోట్లు. ప్రస్తుతం –వారణాసి– చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతోంది. ఆ తర్వాత కూడా అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందించనున్న చిత్రాలలో ప్రియాంక చోప్రా నటిస్తోంది. తదుపరి హృతిక్ రోషన్ సరసన క్రిష్ 4 లో నటించాల్సి ఉంది. ఈ సినిమా బడ్జెట్ 500 కోట్లు అని ప్రచారం ఉంది. కానీ భాగస్వామ్య నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలింస్ తో సమస్యల కారణంగా ఈ ప్రాజెక్ట్ ఆలస్యమయ్యేందుకు ఛాన్సుందని కథనాలొస్తున్నాయి. అలాగే ఫర్హాన్ అక్తర్ తో జీలే జరా లాంటి భారీ మల్టీస్టారర్ లోను ప్రియాంక చోప్రా నటించాల్సి ఉంది. ఈ సినిమా బడ్జెట్ 200 కోట్లు అని ప్రచారం. ఉంది. పై నాలుగు సినిమాలు కలుపుకుంటే సుమారు 5000 కోట్ల బడ్జెట్ అంచనా.





# పెళ్లికేం తొందరలేదు

'వివాహం విషయంలో తొందర లేదు. పెళ్లి చేసుకుంటాను. కానీ దానికంటూ సమయం రావాలి. సరైన వ్యక్తి నా జీవితంలోకి వచ్చినప్పుడే నేను వివాహ బంధంలోకి అడుగు పెడతాను. అప్పుడు నేనే స్వయంగా నా సోషల్ మీడియా అకౌంట్లో ఈ విషయాన్ని పోస్ట్ చేస్తాను. ఆ విషయాన్ని మీతో పంచుకునే మొదటి వ్యక్తిని కూడా నేనే అవుతాను. అప్పటివరకు రూమర్స్ ని సమ్మకండి' అని అంటోంది మృణాల్ ఠాకూర్ తన పెళ్లి గురించి తానే స్వయంగా ప్రకటిస్తానని చెప్పడంతో ఇకపై ఆమెపై ఎన్ని రూమర్స్ వచ్చినా.. అవన్నీ ఫేక్ అని స్పష్టం చేసింది.

# మెగాస్టార్ మూవీలో అనస్వరకు చాన్స్!?

డైరెక్టర్ బాబి కొల్లి డైరెక్షన్లో మెగాస్టార్ చిరంజీవి ఓ భారీ యాక్షన్ డ్రామా చేయబోతున్నారు. దీన్ని దళపతి విజయ్ –జన నాయగన్–, యష్తో –టాక్సిక్– మూవీలను నిర్మిస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె. నారాయణ నిర్మించబోతున్నారు. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ చాలా రోజులుగా జరుగుతోంది. ఈ మూవీని తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో పవర్ ఫుల్ స్టోరీగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఇందు కోసం చిరుకు కూతురుగా ఎవరైతే బాగుంటుందని ఇప్ప టికే కొంత మంది యంగ్ క్రేజీ హీరోయిన్ల పేర్లను పరిశీలించిన టీమ్ ఫైనల్గా –రేఖా చిత్రం–, ఛాంపియన్, విత్ లవ్ చిత్రాల ఫేమ్ అత్యంత ప్రాధాన్యం ఉండటంతో ఆ క్యారెక్టర్లో బాగా పాపులర్ అయిన నటి అయితే బాగుంటుందని భావించిన మేకర్స్, డైరెక్టర్ బాబీ ఆమెను ఫైనల్ చేశారట.





# చిరునవ్వుల కావేరి.. రవితేజ, ప్రియా భవాని

కథానాయకుడు రవితేజ నటిస్తున్న 77వ చిత్రం 'ఇరుముడి'. శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రియా భవానీ శంకర్ కథానాయిక. ఆమె ఇందులో కావేరి అనే పాత్రలో అలరించనుందని తెలియజేస్తూ.. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం తన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అందులో ప్రియ బుగ్గపై రవితేజ ఆప్యాయంగా ముద్దు పెడుతుంటే.. ఆమె చిరునవ్వులు చిందిస్తూ ఆస్వాదించడం కనిపించింది. సినిమాలో వీళ్లిద్దరి కెమిస్ట్రీ ఎంత చూడముచ్చటగా ఉండనుందన్నది ఈ పోస్టర్‌తోనే తెలియజెప్పే ప్రయత్నం చేసింది చిత్ర బృందం. "తండ్రీ – కూతురు అనుబంధాలతో ముడిపడి ఉన్న కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్ ఇది. రవితేజ దీంట్లో గత సినిమాలకంటే భిన్నంగా కొత్త ఎమోషనల్ షేడ్స్ ఉన్న పాత్రలో అలరించనున్నారు. ఇది ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంద"ని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాలో సాయికుమార్, బేబీ నక్షత్ర నటిస్తున్నారు.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ మూవీగా మారింది. ఇప్పటికే ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయ్యింది. ఈ సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ మూవీలో క్యాస్టింగ్ విషయంలో అట్లీ ఎక్కడా రాజీ పడటం లేదు. ఇప్పటికే రష్మిక మందన్న నెగెటివ్ షేడ్ ఉన్న రోల్ చేస్తోందనే వార్తలతో పాటు, మృణాల్ ఠాకూర్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తోందని వినికిడి. అయితే ఇప్పుడు వినిపిస్తున్న మరో ఆసక్తికరమైన అప్‌డేట్ ఏంటంటే.. ఈ మెగా క్యాస్టింగ్‌లో మరో స్టార్ హీరోయిన్ చేరబోతోంది. శ్రీదేవి వారసురాలు, బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మరో కథానాయికగా ఫిక్స్ అయినట్లు సమాచారం. ఇప్పటికే జాన్వీ పేరు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా, మేకర్స్ త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందట. ఒకే సినిమాలో దీపికా, రష్మిక, మృణాల్‌తో పాటు జాన్వీ కూడా తోడవ్వడం అంటే అట్లీ ఏ రేంజ్ లో ప్లాన్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

# అల్లు- అట్లీ సినిమాలో జాన్వీ కపూర్?





# హర్ట్ అయిన మాళవిక

రాజాసాబ్ సినిమాలో వాడిన గ్రాఫిక్స్, బాడీ డబుల్స్ మీద వస్తున్న విమర్శలు హీరోయిన్ మాళవిక మోహనన్‌ను బాగా ఇబ్బంది పెట్టినట్లు కనిపిస్తోంది. సాధారణంగా నటీనటులు తమపై వచ్చే విమర్శలను పట్టించుకోరు. కానీ కొన్నిసార్లు తాము పడ్డ కష్టాన్ని తక్కువ చేసి చూపిస్తే ఎవరికైనా కోపం రావడం సహజం. మాళవిక విషయంలో కూడా అదే జరిగింది. ఆమె తన సొంతంగా స్టంట్స్ చేయలేదని, కేవలం బాడీ డబుల్స్ తోనే పనైపోయిందని వస్తున్న కథనాలు ఆమెను బాగా హర్ట్ చేశాయి. అందుకే ఈసారి కేవలం మాటలతో కాకుండా, ఏకంగా సాక్ష్యాలతో రంగంలోకి దిగింది ఈ ముద్దుగుమ్మ. తను 'ది రాజాసాబ్' కోసం నిజంగానే రిస్క్ తీసుకుని స్టంట్స్ చేశానని నిరూపించడానికి మాళవిక కొన్ని మేకింగ్ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. నెట్టింట వైరల్ అవుతున్న బాడీ డబుల్ ఫోటోలపై క్లారిటీ ఇస్తూ.. తను చిన్నప్పటి నుండే చాలా స్పోర్టివ్‌గా ఉంటానని, ఫిజికల్‌గా ఛాలెంజింగ్ పనులు చేయడం తనకి ఇష్టమని క్లియర్ గా చెప్పేసింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrialp Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787